సీమ వార్త
తెలుగు దినపత్రిక
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా
పేజీలు : 4
ఆదివారం 17 మే 2026

# పుట్టపర్తి లో నారా లోకేష్ తో... జే ఎల్ మురళి రాయల్.

పుట్టపర్తి మే 16 సీమ వార్త



పుట్టపర్తి లో ఎయిర్ క్రాఫ్ట్ ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటుకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మాత్యులు ,యువ నాయకులు నారా లోకేష్ కి పుట్టపర్తి ఎయిర్పోర్ట్ లో టిడిపి రాష్ట్ర నేత, అనంతపురం అర్బన్ బ్యాంక్ చైర్మన్ జెఎల్ మురళి రాయల్.



# నడిచి..చంద్రన్న పిలుపు ఆచరించి..!!

.....ప్లాస్లిక్ భూతాన్ని తరిమి...భవితరాలకు ఆరోగ్యానిద్దాం.

.... ప్లాస్టిక్ నివారణ మహిళలతోనే సాధ్యం....స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మంత్రి.

..... ప్రకృతి వ్యవసాయమే మేలు....

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితలి







# యువతే దేశానికి బలమైన శక్తి..!!

యువత చెడు వ్యసనాలకు దూరం కావాలి

“స్ఫూర్తి” పేరుతో యువతను సన్మార్గంలో నడిపించేందుకు ఫ్రెండ్లీ పోలీసింగ్

చదువుతోపాటు యువతకు క్రీడలు ముఖ్యమే..

యువత కుల ,మతాలు, రాజకీయాలు పేరుతో వేరు కావద్దు

శాంతిభద్రతల పరిరక్షణలో యువత పోలీసులకు తోడుండాలి...

జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్



# అలీబాబా 5 మంది దొంగలు..!!

వీళ్లు దొంగలు కాదు-- తెలివిగా రూ.2 కోట్లు దోచుకున్నారు.

కియా అనుబంధ కంపెనీలో మరో దారుణం

నమ్మిన చిరుద్యోగులే ద్రోహం చేశారు..

కంపెనీ ఇన్వాయిస్ సృష్టించారు


కియా కారు విడిభాగాలు గేట్ దాటించారు

సెక్యూరిటీ కళ్ళు కప్పి తెలివిగా మరో కార్ల కంపెనీకి సరుకు రవాణా

అధికారుల ఆడిటింగ్ లో వెలుగుచూసిన నిజం.

కేసు నమోదు చేసిన పెనుగొండ పోలీసులు










సీమ వార్త
తెలుగు దినపత్రిక

# ఘనంగా జరిగిన శ్రీ శనీశ్వర స్వామీ జయంతి వేడుకలు

- స్వామీ వారి దర్శనానికి వేల్ల సంఖ్య లో పెద్దఎత్తున తరిలి వచ్చిన భక్తులు....
- శనీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, ప్రత్యేక అలంకారణాలు...
- భక్తులు కు ప్రత్యేక సౌకర్యాలు కల్పించ లేనీ ఆలయ కమిటీ...

రొద్దం(పావగడ)మే 16(సీమ వార్త)





కర్ణాటక తుముకూరు జిల్లా పావగడ కేంద్రములో వెలిసిన శ్రీ శనీశ్వర స్వామీ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఆరోజు అమావాస్య, శనివారం, స్వామివారి జయంతి రోజు కావడముతో స్వామీ వారి దర్శనం కోసం కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు వేల్ల సంఖ్యలో భక్తులు పెద్ద ఎత్తున తరిలి రావడము తో భక్తులకు తీవ్ర ఇబ్బందులు కూడా ఎదురకొన్నట్లు భక్తులు తెలిపారు. వేసవి ఎక్కువగా ఉన్నందున పూజల్లో ఉన్న భక్తులకు ఎలాంటి సౌకర్యాలు లేక బీపీలు, షుగర్ లు, ఆయాసం, చిన్నపిల్లలు అక్కడ ఉక్కు పట్టి చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయము దగ్గరభక్తులకు సరైన సౌకరాలు కల్పించడములో ఆలయ కమిటీ విఫలమైనట్లు భక్తుల నుండి విమర్శలు వినిపించాయి. అయితే స్వామీ వారి జయంతి వేడుకల్లో పాల్గొనాలని అలాగే స్వామీ వారికి నవగ్రహ పూజ, థైలాభిషేకము, ఇలా అనేక పూజాకార్యక్రమ ములో పాల్గొని స్వామివారి కృప పొందాలని భక్తులు తెలపారు. మరి ఇప్పటికయినా కర్ణాటక ప్రభుత్వము ఆలయ కమిటీ పై ప్రత్యేక ద్రుష్టి పెట్టాలని భక్తులు తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో పేద విద్యార్థులకు గొడుగులా నీడనిస్తున్న ఉచిత వేసవిబడి.

- పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి మార్గదర్శి విద్యానికేతన్ కృషి చేయడం అభినందనీయం.
- నోటు పుస్తకములు పంపిణీ -- అన్నదాన కార్యక్రమాలలో మునిసిపల్ కమీషనర్ మల్లికార్జున.

హిందూపురం మే16 సీమవార్త.







ప్రశాంత వాతావరణంలో పచ్చని చెట్ల కింద ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించి పేద విద్యార్థులకు వివిధ వృత్తిపరమైన విద్యలలో విద్యనందిస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ చిన్నారులకు గొడుగులా నిడనిస్తున్న ఉచిత వేసవిబడి నిర్వహణ చక్కని కార్యక్రమమని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు.కంప్యూటర్ ,కరాటే, యోగ, డ్రాయింగ్, డాన్స్ తదితర సృజనాత్మక విద్యలలో విద్యనందిస్తున్న మార్గదర్శి విద్యానికేతన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు కె. సాయికళ,కార్యదర్శి కే. మాళప్ప అభినందనీయులని పేర్కొన్నారు. హిందూపురం పట్టణం త్యాగరాజ నగర్ లోగల మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాల ఆవరణంలో కొనసాగుతున్న 28 వ సం. ఉచిత వేసవిబడి విద్యార్థులకు శనివారం నోటు పుస్తకములు పంపిణీ, అన్నదాన కార్యక్రమాలకు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు.రాజ్యలక్ష్మి ఫ్లవర్ డెకరేషన్ నాగరత్న మోహన్ కుమార్ దంపతుల సౌజన్యంతో నిర్వహిస్తున్న వేసవిబడి విద్యార్థులకు పట్టణంలోని శ్రీ బృందావన్ ట్రేడర్స్ ఎరువుల షాపు యజమాన్యం కీ.శే. సేగు కృష్ణయ్య శెట్టి సతీమణి విమలమ్మ కుటుంబ సభ్యులు సి.కె.రవి,శ్రీసత్య, అన్సల్, సుజన్, అవ్యాన్ అన్నదానం చేశారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న కమీషనర్‌య మల్లికార్జునకు, అన్నదానం చేసిన బృందావన్ రవికు, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ కు పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కె.మాళప్ప, కె.సాయికళ, బృందావన్ రవి, రాజ్యలక్ష్మీ మోహన్, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, డ్రాయింగ్ మాస్టర్ శ్రీశైలం, డాన్స్ మాస్టర్ సాయి,మమత, కుమారి , గాయిత్రి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జె.సి.అస్మిత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆగాపే వృద్ధాశ్రమంలోఅన్నదానం





యాడికి మే 16 ( సీమ వార్త )

మండల కేంద్రమైన యాడికి లోని కమలపాడు రోడ్డులో గల ఆగాపే వృద్ధాశ్రమం నందు తాడిపత్రి శాసనసభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా జె.సి. అభిమానులు సెల్ పాయింట్ చాంద్ బాషా, ఫైబర్ చందు, ఫిరోజ్ బాషా, పూల తోట రవిలు కలిసి వృద్ధాశ్రమం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. వృద్ధాశ్రమంలోని వృద్ధులు మాట్లాడుతూ తాడిపత్రి శాసనసభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి గారు అనేక ఉన్నతమైన పదవులు అలంకరించాలని, జె.సి. అస్మిత్ రెడ్డి గారు ఆయురారోగ్యాలతో కలకాలం ఉండాలని వృద్ధులు ఆశీర్వదించారు...ఈ కార్యక్రమంలో జె.సి.అభిమాని విశ్వనాథ్, సుభహాన్, దాసరి రామచంద్ర, మొహమ్మద్ రఫీ, చికెన్ షాప్ వలి, పల్లా శివ, తదితర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు....

## ట్రాఫిక్ రూల్స్ పాటించడం పట్ల విస్తృత అవగాహన

బళ్లారి, మే 16 సీమవార్త:



నగరంలో ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించే విధంగా బళ్ళారి సిటీ ట్రాఫిక్ స్టేషన్ పోలీసులు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బళ్లారి మోటార్స్ షో రూమ్ లో ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ రాజప్ప ఆధ్వర్యంలో హెల్మెట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే పోలీసు శాఖ తీసుకునే చర్యలతో పాటు జరిగే పరిణామాల గురించి వివరించారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం, సీట్ బెల్టులు ధరించడం, ట్రిపుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, మైనర్ బాలురు ద్విచక్ర వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలు, పరిణామాలు గురించి వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా ఉద్యోగులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు కూలిరైతు మృతి

బళ్లారి తాలూకా డి నాగేనహళ్లిలో ఘటన.... గ్రామంలో విషాదం

బళ్లారి, మే 16 సీమవార్త:



ఈ తాలూకా పరిధిలోని మోకా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న డి.నాగేనహళ్లి గ్రామంలో, శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో కురిసిన ఈదురు గాలి, వర్షం పడుతున్న సమయంలో పిడుగుపాటుకు గురై గ్రామానికి చెందిన కూలిరైతు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడిని గొర్రెల కాపరి అయిన గాదిలింగప్ప (32)గా గుర్తించారు. గ్రామ పరిసరాల్లో మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో వర్షం మొదలైంది. ఆ సమయంలో, గాదిలింగప్ప తన తోటలో సపోటా పండ్లను కోయడానికి వెళ్లాడు. వర్షం కురుస్తుండగా పిడుగు పడటంతో అతను తీవ్రంగా గాయపడి, అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది. మృతుడైన గాదిలింగప్ప దాసర నాగెనహళ్లి గ్రామంలో దినసరి కూలీగా పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషించేవాడు. అతని ఆకస్మిక మరణంతో ఆ కుటుంబం దిక్కులేనిదైంది, కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురై కన్నీరు మున్నీరయ్యారు. గాదిలింగప్పకు భార్య మంజమ్మ, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది. మోకా పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. దీనిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# బళ్లారి లారీ యజమానుల సంఘం నూతన అధ్యక్షుడిగా చల్లా మహేష్ ఎన్నిక

బళ్లారి, మే 16 సీమవార్త:




బళ్లారి జిల్లా లారీ యజమానుల సంఘం నూతన అధ్యక్షుడి మరియు కార్యవర్గ సభ్యుల ఎన్నికల ప్రక్రియ నగరంలోని సర్ ఎం. విశ్వేశ్వరయ్య లారీ టెర్మినల్ కార్యాలయంలో ప్రశాంతంగా, విజయవంతంగా జరిగింది. గత కొద్ది రోజులుగా ఎంతో ఆసక్తిని రేకెత్తించిన ఈ సంఘం ఎన్నికల ప్రక్రియ, లారీ యజమానులకు మరియు సభ్యులకు ఎంతో సంతోషాన్ని కలిగించింది. సంఘం నూతన అధ్యక్షుడిగా చల్లా మహేష్ ఎన్నికయ్యారు; నూతన కార్యవర్గ బృందం ప్రకటన వెలువడగానే టెర్మినల్ ప్రాంగణంలో సంబరాల వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మాట్లాడిన సంఘం మాజీ అధ్యక్షుడు మించు శ్రీనివాస్, సభ్యుల సహకారం మరియు సంఘం ఐకమత్యం కారణంగానే కార్యవర్గ ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయని పేర్కొన్నారు. నూతన అధ్యక్షుడు చల్లా మహేష్ ఎంతో అనుభవజ్ఞుడని, ఆయన లారీ యజమానుల సమస్యలకు సానుకూలంగా స్పందిస్తూ, సంఘాన్ని మరింత బలోపేతం చేస్తారనే పూర్తి నమ్మకం తనకు ఉందని ఆయన తెలిపారు.
అదే సమయంలో, నూతన అధ్యక్షుడు చల్లా మహేష్‌ను మరియు ఇతర కార్యవర్గ సభ్యులను శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. సభ్యులు బాణసంచా కాల్చి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.
నూతన అధ్యక్షుడు చల్లా మహేష్ మాట్లాడుతూ, లారీ యజమానుల ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తానని హామీ ఇచ్చారు. రవాణా రంగ సమస్యల పరిష్కారం కోసం, లారీ టెర్మినల్ అభివృద్ధి కోసం, అలాగే డ్రైవర్లు మరియు యజమానుల సంక్షేమం కోసం సంఘం చురుకుగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘానికి చెందిన సీనియర్ నాయకులు, కార్యవర్గ సభ్యులు, లారీ యజమానులు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## బాబు జన్మదిన వేడుకలను సేవా దినంగా మార్చిన సేవా భారత్ ట్రస్ట్

....పేదల మధ్య కే. బాబు పుట్టినరోజు వేడుకలు..సేవా స్ఫూర్తితో సేవా భారత్ ట్రస్ట్



రాయదుర్గం మే 16 సీమ వార్త

గుమ్మగట్ట మండలం లోని కొత్తపల్లి గ్రామవాసి కే. బాబు జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.సేవా భారత్ ట్రస్ట్ వ్యవస్థాపకులు జి. గంగారామ్ ఆధ్వర్యంలో పట్టణంలోని పేదలు, నిరాశ్రయులు, కార్మికులకు ఆహార పొట్లాలు పంపిణీ చేస్తూ మానవత్వాన్ని చాటారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, "స్వార్థం లేని సేవే నిజమైన పండుగ" అని పేర్కొన్నారు.కే. బాబు ఎప్పటికప్పుడు ప్రజలకు అండగా నిలుస్తూ సేవలో ముందుండే నాయకుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో సేవాభావం మరింత పెంపొందించాలనే సంకల్పంతో కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

## అనంత నడిబొడ్డున... మహాసంగ్రామం.

.... జూన్ 11న అనంత లో మహా ర్యాలీ... యూనియన్ జిల్లా అధ్యక్షులు నీలం అశోక్.



పరిగి మే 16 సీమ వార్త

ఏపీ సిపిఎస్ సిపి పిలుపుమేరకు జులై 11 రెండవ శనివారం రోజున "అనంతసాయి మహా సంగ్రామం " పేరుతో అనంతపురం నడిబొడ్డున నిర్వహిస్తున్న యూనియన్ జిల్లా అధ్యక్షులు నీలం అశోక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా ర్యాలీ మరియు మహాసభ కార్యక్రమ ప్రచారంలో భాగంగా సంఘ వ్యవస్థాపకులు పాలెల రామాంజనేయులు యాదవ్ , జిల్లా అధ్యక్షులు నీలం అశోక్ ఆధ్వర్యంలో పరిగి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం నందు ఇప్పుడు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా నాయకులు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు తప్ప జిపిఎస్, యుపిఎస్ లాంటి విధానాలు మాకి అవసరం లేదని , కూటమి ప్రభుత్వం వెంటనే సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని , అన్ని ప్రభుత్వ శాఖల సిపిఎస్ ఎంప్లాయిస్ అందరూ తాము నష్టపోతున్న తీరు పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరడం జరిగింది. జులై 11న జరగబోయే కార్యక్రమానికి పెద్ద మొత్తంలో వైద్య ఆరోగ్య సిబ్బంది హాజరుకావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ సురేష్ కుమార్, స్వరూప రెడ్డి, నవీన మరియు వైద్య ఆరోగ్య సిబ్బంది 50 మంది పాల్గొన్నారు.

## పవన్ భౌతిక కాయానికి నివాళులర్పించిన మంత్రి

సోమందేపల్లి మే 16 సీమ వార్త



మండల కేంద్రంలోని సప్తగిరి కాలనీకి చెందిన పవన్ శుక్రవారం పెనుకొండ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మరణించగా శనివారం మంత్రి సవితమ్మ వారింటికి వెళ్లి భౌతిక దేహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొన్న ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు

సోమందేపల్లి మే 16 సీమ వార్త



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ప్రతి మూడో శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహించబడుతున్న "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం" లో భాగంగా మూడవ శనివారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న వ్యాపారస్తులకు ప్లాస్టిక్ వల్లన కలిగే నష్టాలు మరియు పరిసరాల పరిశుభ్రం గురించి ఎంపిడిఓ వెంకటలక్ష్మమ్మ అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా ప్రజలలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరుగుతోంది. పరిశుభ్రత వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను తొలగించి,పిచ్చిమొక్కలు, చెత్త, వ్యర్థాలను తొలగించడం, పరిసరాల శుభ్రత, పర్యావరణ పరిరక్షణ చర్యలు తదితర అంశాల గురించి మాట్లాడారు. అధికారులు నాయకులు, పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది చేత స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నడిమిపల్లి వెంకటేష్, మాజీ ఎంపీటీసీ కిష్టప్ప,జనసేన పార్టీ నాయకులు రంగేపల్లి నాగరాజు, ఎర్రిస్వామి చిప్పల, పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది,పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులతో మంత్రి మాట -మంతి కార్యక్రమం.






**ధర్మవరం మే 16 సీమ వార్త ;**

ఇటీవల పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభావంతులైన విద్యార్థులతో ధర్మవరం ఎమ్మెల్యే ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎన్డీఏ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు 550కు పైగా మార్కులు వచ్చిన విద్యార్థులతో మంత్రి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తదుపరి విద్యార్థులకు మంత్రి మెమొంటోలను అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే రేపటి ఐఏఎస్ ఐపిఎస్ లు కావాలి అని, ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి అనుకోవొద్దు అని, ప్రతిభకు పూర్తి అండగా ఉంటామని వారు స్పష్టం చేశారు, ఐఏఎస్ ఐపీఎస్ లక్ష్యాలు ఉన్న విద్యార్థులకు ఉచిత శిక్షణ కూడా అందిస్తామని తెలిపారు. ఇప్పటికే సంస్కృతి సేవా సమితి ద్వారా ఉచిత కోచింగ్ వసతి కల్పిస్తున్నామన్న విషయాన్ని వారు గుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఎన్డీఏ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులుగా మీరు తెచ్చిన మంచి మార్కులు మీ కష్టానికి మీ తల్లిదండ్రుల త్యాగానికి ఉపాధ్యాయుల నిబద్ధతకు నిదర్శనమని వారు తెలుపుతూ అభినందించారు. అంతేకాకుండా ఈ కృషికి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను ప్రత్యేకంగా వారు కృతజ్ఞతలను తెలియజేశారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఒక లక్ష్యము ఉండాలని తెలిపారు. చిన్న వయసులోనే సివిల్స్ వంటి ఉన్నత లక్ష్యాలపై అవగాహన కల్పించడమే మా లక్ష్యము అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఎంఈఓ లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నీరు నిల్వ లేకుండా చూస్తేనే డెంగ్యూ నియంత్రణ

**ప్రపంచ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకుని ప్రతిజ్ఞ కార్యక్రమం**

**దోమల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత : డాక్టర్ శేఖర్ రెడ్డి**

**టి సుందుపల్లె, మే 16 సీమవార్త**



రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బెస్తపల్లి గ్రామంలో ప్రపంచ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమాన్ని డాక్టర్ శేఖర్ రెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ఏడీస్ ఈజిప్టీ ఆడ దోమ కాటు వల్ల వస్తుందని, ఈ దోమలు మంచి నీటిలో పెరుగుతాయని తెలిపారు. ముఖ్యంగా కూలర్లు, పాత టైర్లు, టెంకాయ చిప్పలు, వాటర్ ట్యాంకుల్లో నీరు నిల్వ ఉంటే దోమలు పెరుగుతాయని హెచ్చరించారు. డెంగ్యూ జ్వరంతో బాధపడేవారిలో అధిక జ్వరం, తీవ్ర తలనొప్పి, కళ్ల నొప్పి, వికారం వంటి లక్షణాలు కనిపిస్తాయని చెప్పారు.నీటి పాత్రలను శుభ్రపరచి, మూతలు పెట్టుకోవాలని, ప్రతి ఒక్కరూ దోమతెరలు వినియోగించాలని సూచిస్తూ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో వీర నారాయణ, పార్వతమ్మ, గంగాధర్, సీహెచ్ఓలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కె. హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమం".






**ధర్మవరం మే 16 సీమ వార్త:**

ధర్మవరం పట్టణంలోని స్థానిక కే. హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. బి. గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్, డా. కె.ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా "ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్"కు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం ప్రభుత్వ సంస్థలు, విద్యా సంస్థలు, గ్రామాలు మరియు పట్టణాలను ప్లాస్టిక్ వ్యర్థాలు మరియు కాలుష్య రహితంగా మార్చడమని ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకం తగ్గించడంపై అవగాహన కల్పించాలని, ముందుగా మన కుటుంబ సభ్యులకు,ఇరుగు పొరుగు వారికి తెలియచేయలని విద్యాసంస్థలు మరియు ప్రభుత్వ కార్యాలయాలను "వ్యర్థ రహిత" కేంద్రాలుగా తయారుకావాలని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రభుత్వాలు యేనలేనికృషి చేస్తున్నాయని తేలిపారు. డా.బి. గోపాల్ నాయక్, ప్లాస్టిక్ సంచుల బదులు బట్టల సంచుల వాడకాన్ని ఉపయోగించాలనీ విద్యార్థులకు తెలియజేసారు. అనంతరం కళాశాలలో ప్లాస్టిక్ మరియు వ్యర్థాలను తొలగించి స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చెశారు. ఈ కార్యక్రమంలో డా.బి. గోపాల్ నాయక్, బి.ఆనంద్, జి.మీనా, జి. ధనుంజయ,, ఎస్ ఒబులపతి, వెంకట లక్ష్మి, గంగా, నల్లమ్మ తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.ప్రభాకర్ రెడ్డిగారు ఒక ప్రకటనలో తెలిపారు.

# 19 అర్ధరాత్రి నుండి కేఎస్ఆర్టీసీ సమ్మె సైరన్

## 38 నెలల బకాయిల విడుదల కోసం డిమాండ్:

**బస్సుల బంద్‌కు పిలుపునిచ్చిన కెఎస్ఆర్ టి సి ఉద్యోగులు**

**బళ్లారి, మే16 సీమవార్త:**




తమ డిమాండ్ల సాధనకై రాష్ట్ర వ్యాప్తంగా కె ఎస్ ఆర్ టి సి ఉద్యోగులు తమ విధులు బహిష్కరించి ఈనెల 19 అర్ధరాత్రి నుంచి సమ్మె చేపట్టనున్నట్లు బస్సుల సంచారం బంద్ చేయనున్నట్లు ఆర్టీసీ ఉద్యోగుల యూనియన్ నాయకుడు ఆదిమూర్తి తెలిపారు. వివిధ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ, కె ఎస్ ఆర్ టి సి ఇతర రవాణా సంస్థల సిబ్బంది రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్మా చట్టాన్ని అమలు చేసినప్పటికీ, మేము భయపడే ప్రసక్తే లేదు. ఉద్యోగుల హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుందన్నారు. నగరంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ, వేతన సవరణతో సహా వివిధ డిమాండ్లతో రవాణా ఉద్యోగులు గత కొన్ని నెలలుగా పోరాడుతున్నప్పటికీ, సమస్య పరిష్కారం దిశగా ప్రభుత్వం సీరియస్‌గా స్పందించడం లేదని ఆయన ఆరోపించారు.

రవాణా ఉద్యోగులకు చెల్లించాల్సిన 38 నెలల వేతన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, కనీసం 25 శాతం వేతన పెంపును అమలు చేయాలని డిమాండ్ చేసిన ఆయన, ప్రభుత్వం ప్రకటించిన 12.5 శాతం వేతన పెంపు ఉద్యోగులకు అన్యాయమని పేర్కొన్నారు.

"కఠిన పరిస్థితుల్లోనూ రవాణా ఉద్యోగులు ప్రజా సేవలో నిమగ్నమై ఉన్నారు. అయినప్పటికీ, వారి కఠోర శ్రమకు తగిన గౌరవం మరియు సౌకర్యాలు వారికి లభించడం లేదు. మా పోరాటం కేవలం వేతనాల కోసం మాత్రమే కాదు, ఉద్యోగుల జీవితాలకు భద్రత మరియు గౌరవం కల్పించడం కోసం," అని ఆయన పేర్కొన్నారు.

అత్యావసర సేవల నిర్వహణ చట్టం (ఎస్మా) అమలుపై స్పందిస్తూ, "ఉద్యోగులను బెదిరించడం ద్వారా ఈ పోరాటాన్ని అణచివేయలేరు. ప్రభుత్వం మా డిమాండ్లకు స్పందించకపోతే, మా పోరాటం మరింత తీవ్రమవుతుంది," అని ఆయన హెచ్చరించారు.

మే 19 రాత్రి నుండి రాష్ట్రవ్యాప్తంగా బస్సు సేవలను నిలిపివేయాలని తాము నిర్ణయించుకున్నట్లు ప్రకటించిన ఆయన, "బస్సు బంద్ కారణంగా ప్రజలకు కొంత అసౌకర్యం కలగవచ్చు. కానీ దీనికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే వహించాలి," అని అన్నారు.

ఈ సందర్భంగా, తమ నిరసన మరియు బస్సు బంద్ గురించి ప్రజలకు తెలియజేసేందుకు రవాణా ఉద్యోగులు కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# సత్యసాయి జిల్లాలో విద్యా సంస్థల బస్సుల ప్రత్యేక తనిఖీలు

**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

**- ...జిల్లా రవాణా శాఖ అధికారులు హెచ్చరిక**

**పుట్టపర్తి మే16 (సీమవార్త బ్యూరో) :-**






విద్యార్థుల భద్రతే ధ్యేయంగా శ్రీ సత్యసాయి జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో విద్యా సంస్థల బస్సుల ప్రత్యేక తనిఖీలు ముమ్మరంగా సాగుతున్నాయి. రవాణా కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 5 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రోజువారీ తనిఖీలు నిర్వహిస్తున్నారు.జిల్లాలో మొత్తం 596 విద్యా సంస్థల బస్సులు నమోదు కాగా, శనివారం నాటికి సాధించిన పురోగతి వివరాలు కింది విధంగా ఉన్నాయి.

ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు: 05

తనిఖీ చేసిన విద్యా సంస్థలు: 85

తనిఖీ చేసిన బస్సులు: 244

షోకాజ్ నోటీసులు జారీ చేసిన బస్సులు: 71,ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పర్మిట్, ఇన్సూరెన్స్, డ్రైవర్ లైసెన్స్ వంటి పత్రాలలో లోపాలు, అలాగే స్పీడ్ గవర్నర్లు, ఎమర్జెన్సీ ఎగ్జిట్లు, అగ్నిమాపక సిలిండర్లు, ప్రథమ చికిత్స కిట్లు లేని 71 బస్సులకు ఇప్పటికే షోకాజ్ నోటీసులు జారీ చేశారు. యాజమాన్యాలు నిర్ణీత గడువులోగా లోపాలను సరిదిద్ది, సంబంధిత పత్రాలను రవాణా శాఖ కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుంది. నిబంధనలు ఉల్లంఘిస్తే మోటారు వాహనాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలోని అన్ని విద్యా సంస్థల బస్సులను కవర్ చేసే వరకు ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతాయని జిల్లా రవాణా అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

# బత్తలపల్లిలో 12వ రోజుకు చేరిన కార్మికుల దీక్ష.

**- బహుజన సమాజ్ పార్టీ మరియు ఎస్సీ జన సంఘం నాయకుల సంఘీభావం.**

**- ప్రజల దాహార్తిని తీర్చే చేతులకు సంకెళ్లా! కార్మికుల పొట్ట కొడితే తాగునీటి సరఫరా ఆగిపోదా.**

**- చొరవ చూపని మంత్రులు, ఎమ్మెల్యేలు - సమస్య పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం.**

**- అధికారుల ఉదాసీనతకు పరాకాష్ట:**

**- సత్యసాయి ప్రాజెక్ట్ కార్మికుల దుస్థితికి బాధ్యులెవరు.**

**- సత్యసాయి కార్మికుల ఆకలి పోరాటం - ప్రభుత్వానికి కనబడటం లేదా.**

**ధర్మవరం మే 16 సీమ వార్త:**



శ్రీ సత్యసాయి నీటి సరఫరా పథకం కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం చేపట్టిన నిరవధిక సమ్మె నేటికి 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బత్తలపల్లిలో దీక్ష చేస్తున్న కార్మికులకు ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షులు దాసగానిపల్లి కుళ్లాయప్ప, మరియు రాష్ట్ర ఇంచార్జి మాల్యావంతం రాంప్రసాద్,బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్, తమ పూర్తి మద్దతును ప్రకటించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేద ప్రజల కుటుంబాల జీవనాధారం ప్రశ్నార్థకం గా మారిందని గత ఐదు నెలలుగా జీతాలు రాకపోతే కార్మికుల కుటుంబాలు ఎలా గడవాలని వారు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే నేడు కార్మికులకు ఈ దుస్థితి దాపురించిందని మండిపడ్డారు. నీటి సరఫరాలో కార్మికుల పాత్ర ఎన్నో ఏళ్లుగా సత్యసాయి ట్రస్ట్ ద్వారా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తాగునీటి సరఫరా సక్రమంగా జరుగుతోందంటే అది కేవలం ఈ కార్మికుల కష్టం వల్లేనని, అలాంటి వారిని రోడ్డున పడేయడం అన్యాయమని వాపోయారు. అధికార యంత్రాంగంపై విమర్శలు చేస్తూ సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ పథకంపై దృష్టి సారించాలని ఆదేశించినప్పటికీ, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయం. అధికారులు ఇప్పటికీ స్పందించకపోవడం దుర్మార్గమని వారు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధుల బాధ్యత స్థానిక ఎమ్మెల్యేలు, జిల్లా మంత్రులు ప్రత్యేక చొరవ చూపి, గ్రామాల్లో నీటి సరఫరా యధావిధిగా కొనసాగేలా మరియు కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం మరియు అధికారులు వెంటనే స్పందించి కార్మికుల సమస్యలను తీర్చకపోతే, రాబోయే రోజుల్లో కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర-కర్ణాటక స్టేట్ ఇంచార్జ్ సాకే కుళ్లాయప్ప , అధికార ప్రతినిధి మేకల రమేష్, బిఎస్పీ నాయకులు,నారాయణ స్వామి మరియు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# బళ్లారిలో ఆగస్టు 2న 'స్టీల్ సిటీ రన్'

**ఆరోగ్య అవగాహన కోసం పరుగు సందేశం**

**బళ్లారి, మే 16 సీమవార్త:**




నగరంలోని యువత మరియు ప్రజలలో ఆరోగ్యం, ఫిట్‌నెస్ పట్ల అవగాహన కల్పించే లక్ష్యంతో, ' స్టీల్ సిటీ రన్' యొక్క 5వ ఎడిషన్‌ను ఆగస్టు 2న 'బళ్లారి సైక్లిస్ట్స్ అండ్ రన్నర్స్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ తిప్పారెడ్డి ఎం. తెలిపారు. శుక్రవారం నగరంలోని ఒక ప్రైవేట్ హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత నాలుగేళ్లుగా విజయవంతంగా కొనసాగుతున్న ఈ పరుగు పోటీకి, ఈసారి మరిన్ని కొత్త విశేషాలను జోడించినట్లు చెప్పారు. "క్రమం తప్పకుండా పరుగు, వ్యాయామం చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ప్రజలలో ఫిట్‌నెస్ పట్ల అవగాహన కల్పించేందుకే ఈ 'స్టీల్ సిటీ రన్'ను నిర్వహిస్తున్నాము. ప్రతి ఏటా దీనికి మంచి స్పందన లభిస్తోంది, ఈసారి కూడా భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొంటారని ఆశిస్తున్నానన్నారు. ఈసారి, 3 కి.మీ 'మధ్యారం'తో పాటు, 5 కి.మీ, 10 కి.మీ మరియు కొత్తగా 16 కి.మీ (10 మైళ్లు) విభాగాలను ప్రవేశపెట్టారు. పరుగును సీరియస్‌గా తీసుకునే ఔత్సాహికులను దృష్టిలో ఉంచుకుని ఈ 16 కి.మీ విభాగాన్ని జోడించినట్లు ఆయన వివరించారు. 2022లో జరిగిన మొదటి ఎడిషన్‌లో 1,100 మందికి పైగా పాల్గొనగా, తర్వాతి ఎడిషన్లలో పాల్గొనేవారి సంఖ్య క్రమంగా పెరుగుతూ వచ్చింది. గత రెండు ఎడిషన్లలో సుమారు 4,200 మంది పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీల కోసం రిజిస్ట్రేషన్ రుసుమును 16 కి.మీ పరుగుకు ?800, 10 కి.మీకి ?600, 5 కి.మీకి ?500 మరియు 3 కి.మీ 'మజ్జా రన్'కు ?450గా నిర్ణయించడం జరిగింది. 16, 10 మరియు 5 కి.మీ విభాగాలలో (పురుషులు, మహిళల విభాగాలు కలిపి) 7 లక్షలకు పైగా విలువైన బహుమతులను పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. పాల్గొనేవారందరికీ టీ-షర్టులు, బి ఐ బి నంబర్లు, బ్యాగులు, అల్పాహారం, తాగునీరు మరియు ఈ కార్యక్రమానికి సంబంధించిన ఛాయాచిత్రాలను అందజేస్తారు. అలాగే, 16, 10 మరియు 5 కి.మీ పోటీదారులకు 'చిప్ టైమింగ్', 'ఫినిషర్ మెడల్స్' మరియు 'ఈ-సర్టిఫికెట్' సదుపాయాలను కూడా కల్పిస్తామని ఆయన చెప్పారు. ఆసక్తి ఉన్నవారు www.steelcityrun.com వెబ్‌సైట్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. ఉపాధ్యక్షులు నరేంద్ర గాంధీ, కార్యదర్శి వికాస్ జైన్, సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ శార్దా, కోశాధికారి వినోద్ జైన్, డాక్టర్ బి.కె. సుందర్, డాక్టర్ రవి శంకర్, స్టీల్ సిటీ రన్ పదాధికారులు విలేకరుల సమావేశానికి హాజరయ్యారు.

# ప్లాస్టిక్ రహిత ఆసుపత్రిగా తీర్చిదిద్దుతాం.

– ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు.

ఫోటో నెంబర్ 12

ధర్మవరం మే 16 సీమ వార్త ;

ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ప్లాస్టిక్ రహిత ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ సంకారపు నరసింహులు, స్పందన ఆసుపత్రి డాక్టర్ డాక్టర్ వై సోనియా, పుల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర అనే కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిలో ఒక నిర్ణీత ప్రదేశంలో ప్లాస్టిక్ ను అక్కడే వేసేలా ఏర్పాటు చేశారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రిలో శానిటరీ వర్కర్స్ గా పనిచేస్తున్న 13 మందికి స్పందన హాస్పిటల్ అధినేత డాక్టర్ సోనియా ఆధ్వర్యంలో ప్రత్యేక బహుమతులను పంపిణీ చేశారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లడ్ సెక్షన్ లో ఉన్న టెక్నికల్ అసిస్టెంట్ హరిని, తదుపరి రాధాకృష్ణను ప్రత్యేకంగా సత్కరిస్తూ డిన్నర్ సెట్టును బహుమతిగా వారు పంపిణీ చేశారు. అనంతరం అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రజల ఆరోగ్య విషయంలో కానీ, ప్రభుత్వ ఆసుపత్రిలో గల సమస్యలను పరిష్కరించుటలో విశేష కృషి చేయడం సంతోషించదగ్గ విషయమని తెలుపుతూ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాలుగా వైద్య సేవలు అందించుటకు వైద్యులు మరింత సేవను బాధ్యతగా రూపంలో అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జ్ సూపర్డెంట్ డాక్టర్ హరి శ్రీనివాస్ తో పాటు ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.




# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి డాక్టర్ దిలీప్

సుండుపల్లె మే 16 సీమవార్త

మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ ఫర్హా ఖానం, డాక్టర్ దిలీప్ ఆధ్వర్యంలో సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలతో కలిసి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. అలాగే దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై అవగాహన సమావేశం నిర్వహించి గ్రామంలో ర్యాలీ చేపట్టినట్లు డాక్టర్ దిలీప్ తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దోమల కాటుకు గురికాకుండా దోమతెరలు వినియోగించాలని సూచించారు. వారం రోజులకంటే ఎక్కువకాలం నీరు నిల్వ ఉంచకుండా పారబోసి, పాత్రలను శుభ్రపరచి ఆరబెట్టి తిరిగి ఉపయోగించాలని తెలిపారు. ప్రతి శుక్రవారం నిర్వహించే "డ్రై డే" కార్యక్రమంలో భాగంగా మురికి నీటి కాలువలను శుభ్రం చేసి, నీరు నిల్వ లేకుండా చూడాలని కోరారు. ఇంటిచుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమల నివారించేందుకు రాత్రి వేళల్లో వేపాకు పొగ వేయాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా జ్వరాలతో బాధపడితే వెంటనే ఆసుపత్రికి వచ్చి వైద్యులను సంప్రదించాలని, అవసరమైన నివారణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. దోమల నివారణ కోసం మందుల పిచికారీ (స్ప్రే) కూడా చేపడతామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో రామకృష్ణ యాదవ్, మాధవి, సదాశివారెడ్డి, అలివేలమ్మ, రామయ్య, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంగా ధర్మవరంలో భారీ అవగాహన కార్యక్రమం







- స్వచ్ఛ ఆంధ్ర -- ప్లాస్టిక్ రహిత రాష్ట్రం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్
- ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణమే ప్రజల ఆరోగ్య రక్షణకు అసలైన మార్గం
- ప్లాస్టిక్ రహిత ధర్మవరం కోసం ప్రజలందరూ ముందుకు రావాలి
- ప్లాస్టిక్ వ్యర్థాలే క్యాన్సర్ వంటి వ్యాధులకు ప్రధాన కారణం
- వేస్ట్ టు వెల్త్ ద్వారా చెత్తను సంపదగా మారుస్తున్నాం
- 85 లక్షల టన్నుల చెత్త నిర్మూలనకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది
- వ్యాపారులు, హోటళ్లు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలి
- స్వచ్ఛతపై మీడియా మరింత చైతన్యం కల్పించాలి : మంత్రి సత్యకుమార్ యాదవ్
- ప్లాస్టిక్ రహిత ధర్మవరం నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి
- ప్లాస్టిక్ కాలుష్యంపై ఇంటింటికీ అవగాహన కల్పిస్తున్నాం -- జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

ధర్మవరం రూరల్ మే 16 సీమవార్త :--

ధర్మవరం పట్టణంలోని కాలేజ్ సర్కిల్ వద్ద శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర -- ప్లాస్టిక్ రహిత రాష్ట్రం అవగాహన కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ గారితో కలిసి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి మరియు ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ గారు పాల్గొని ప్రజలకు స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ మరియు ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ అవగాహన ఫ్లెక్సీ ప్రజల దృష్టిని ఆకర్షించింది. ప్లాస్టిక్ వద్దంటే -- నో చెప్పండి, ప్రకృతిని కాపాడండి అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజలకు ప్రత్యక్షంగా వివరించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ గారి స్వచ్ఛత ఆశయాలను సాకారం చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ గారు దేశవ్యాప్తంగా ప్రారంభించిన స్వచ్ఛ భారత్ మిషన్ దేశ ప్రజల ఆరోగ్య సంరక్షణలో చారిత్రాత్మక మార్పుకు నాంది పలికిందన్నారు. దేశవ్యాప్తంగా 12 కోట్లకు పైగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగై, నీటి ద్వారా మరియు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు గణనీయంగా తగ్గాయని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు ప్రతి నెల రెండవ మరియు మూడవ శనివారాల్లో స్వచ్ఛత కార్యక్రమాలను ఉద్యమంలా నిర్వహిస్తున్నామని తెలిపారు. పరిశుభ్రత అనేది ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాకుండా ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి జీవన విధానంగా మారాల్సిన అవసరం ఉందన్నారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా మంత్రి గారు స్వయంగా ధర్మవరం పట్టణంలోని పలు దుకాణాలు, వీధి వ్యాపారులు, బండి దుకాణాల వద్దకు వెళ్లి ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. ప్లాస్టిక్ కవర్లను వాడకుండా ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని సూచించారు. ముఖ్యంగా రోడ్డు పక్కన పూలు అమ్ముకునే ఒక మహిళా వ్యాపారస్తురాలు ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిరాకరించి పర్యావరణ హిత విధానాన్ని అనుసరిస్తున్నట్లు తెలుసుకుని మంత్రి గారు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఆమె సేవాభావాన్ని గుర్తిస్తూ అక్కడికక్కడే శాలువాతో ఘనంగా సన్మానించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్లాస్టిక్ వల్ల భూమి, నీరు మరియు గాలి తీవ్రంగా కలుషితమవుతున్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. సాధారణంగా మనం ఉపయోగించే ఒక ప్లాస్టిక్ కవర్ భూమిలో పూర్తిగా కలవడానికి 16 నుంచి 20 సంవత్సరాలు పడుతుందని, ప్లాస్టిక్ బాటిల్స్ కరగడానికి 50 నుంచి 60 సంవత్సరాలు పట్టే పరిస్థితి ఉందన్నారు. ఈ ప్లాస్టిక్ వ్యర్థాల ప్రభావం కారణంగా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు భయంకరంగా పెరుగుతున్నాయని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 15.60 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని, అందులో 8.75 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఏటా 75 వేలకుపైగా కొత్త కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు ఇప్పటికైనా అప్రమత్తం కావాల్సిన అవసరం ఉందన్నారు. "మన పిల్లల భవిష్యత్తు కోసం ప్లాస్టిక్‌కు గుడ్‌బై చెప్పాల్సిన సమయం వచ్చింది" అని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ కాలంలో రాష్ట్రవ్యాప్తంగా పేరుకుపోయిన 85 లక్షల టన్నుల చెత్తను అలాగే వదిలేయకుండా, వేస్ట్ టు వెల్త్ విధానంలో సంపదగా మార్చే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి వివరించారు. భవిష్యత్తులో ప్లాస్టిక్ వినియోగాన్ని నేరంగా పరిగణించేలా చట్టపరమైన చర్యలు కూడా తీసుకొచ్చే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. అయితే చట్టాల కంటే ముందుగా ప్రజల్లో స్వచ్ఛంద మార్పు రావాలని, ముఖ్యంగా వ్యాపారులు, హోటళ్లు, స్ట్రీట్ వెండర్లు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని సూచించారు. మీడియా ప్రతినిధులు కూడా ప్రజల్లో నిరంతరం అవగాహన కల్పిస్తూ పరిశుభ్రమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. పరిశుభ్రమైన సమాజం ద్వారానే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యం. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగంగా ధర్మవరాన్ని ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దుదాం అని మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ... ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి కలుగుతున్న నష్టాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈసారి ప్రత్యేకంగా ప్లాస్టిక్ వినియోగ నియంత్రణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వల్ల భూమి, నీరు మరియు గాలి తీవ్రంగా కలుషితమవుతున్నాయని, దీని ప్రభావం ప్రజల ఆరోగ్యంపై దీర్ఘకాలికంగా పడుతోందని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వినియోగం ఒక అలవాటుగా మారిపోయిందని, ఇప్పుడు దానిని నియంత్రించడం ప్రతి పౌరుడి వ్యక్తిగత బాధ్యతగా మారిందన్నారు. ఈ కార్యక్రమాన్ని కేవలం ఒకరోజు కార్యక్రమంగా కాకుండా, నెల రోజులపాటు క్షేత్రస్థాయిలో విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ, వార్డు స్థాయిలో ఉన్న మెడికల్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్లాస్టిక్ వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పిస్తారని వివరించారు. కార్యక్రమంలో భాగంగా ధర్మవరం పట్టణంలోని పలు స్ట్రీట్ వెండర్లను అధికారులు సందర్శించారు. ముఖ్యంగా పూలు అమ్ముకునే వ్యాపారులు కాగితపు కవర్లు ఉపయోగిస్తూ పర్యావరణ హిత విధానాన్ని అనుసరిస్తుండటం అభినందనీయమన్నారు. అయితే కొంతమంది బేకరీలు మరియు ఇతర వ్యాపార సంస్థలు ఇప్పటికీ ప్లాస్టిక్ కవర్లనే వినియోగిస్తున్నాయని, అలాంటి వారు వెంటనే ప్రత్యామ్నాయాల వైపు మారాలని సూచించారు. ప్రభుత్వం చర్యలు తీసుకోవడం ఒక్కటే సరిపోదు. ముందుగా ప్రతి వ్యక్తిలో మార్పు రావాలి. వ్యక్తి మారితే సమాజం మారుతుంది. సమాజం మారితే మన పట్టణం, మన జిల్లా స్వచ్ఛంగా మారుతుంది" అని కలెక్టర్ పేర్కొన్నారు.

## మానవత్వానికి నిదర్శనం మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



యాడికి మే 16 ( సీమ వార్త )

యాడికి మండలంలో మానవత్వాన్ని చాటుతూ మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు ఓ వృద్ధుడికి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. యాడికి మండల కేంద్రానికి చెందిన బండి కారి మద్దిలేటి (80) మూడు రోజుల క్రితం మృతి చెందగా, మృత దేహం పూర్తిగా కుళ్ళిపోయిన స్థితికి చేరింది. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ముందుకు రాని పరిస్థితిలో మృతుడి కుమారుడు తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. సమాచారం అందుకున్న మే ఐ హెల్ప్ యు సభ్యులు బండారు బాలకృష్ణ, చందగాని ధృవనారాయణ, సాకరే శంకరప్ప, టి. లక్ష్మీకాంత మ్మ, ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి వెంటనే స్పందించి మృతదేహాన్ని శుభ్రం చేసి, హిందూ సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. ఫౌండేషన్ సభ్యుల సేవాభావాన్ని స్థానికులు అభినందిస్తూ, సమాజంలో ఇంకా మానవత్వం బతికే ఉందని కొనియాడుతున్నారు.

## పుట్టపర్తి లో యుద్ధ విమాన కర్మాగారం వల్ల రాయలసీమ ప్రజలకు వరం .

రాష్ట్ర బీసీ మహిళ అధ్యక్షురాలు సంకారపు జయ శ్రీ.

ధర్మవరం మే 16 సీమ వార్త ;



పుట్టపర్తి లో యుద్ధ విమాన కర్మాగారం ఏర్పడటం రాయలసీమ ప్రజలకు ఒక వరం లాగా మారిందని రాష్ట్ర బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలు సంకారపు జయ శ్రీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మే 15వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ ను గౌరవంగా కలిశారు. ఈ సందర్భంగా స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకారపు జయశ్రీ ని కేంద్ర రక్షణ మంత్రి కు పరిచయం చేశారు. అనంతరం రాష్ట్ర సమస్యలు గూర్చి వారికి వివరించారు. తదుపరి సంకారపు జయశ్రీ మాట్లాడుతూ, రక్షణ శాఖ మంత్రి, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ను కలవడం ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. పుట్టపర్తి లో 450 ఎకరాలకు పైగా యుద్ధ విమానాల పార్ట్ లను మన రాయలసీమలోని పుట్టపర్తిలో ప్రారంభించినందుకు వారికి కృతజ్ఞతలను తెలియజేశారు. అంతేకాకుండా రాయలసీమ ప్రజలకు ముఖ్యంగా పుట్టపర్తి ప్రజలకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. తదుపరి మున్ముందు పుట్టపర్తి అభివృద్ధి బాటలో జిల్లాకే కీలకంగా మారిందని తెలిపారు. పుట్టపర్తి లో ఇటువంటి యుద్ధ విమాన కర్మాగారం ఏర్పడటం గొప్ప గర్వంగా సంతోషంగా ఉందని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం ద్వారా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించుట గర్వించదగ్గ అంశము అని తెలుపుతూ కేంద్రమంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలియజేసినట్లు వారు తెలిపారు.

## మాజీ ఎంపిటిసి చదివే వెంకట లక్ష్మమ్మ మృతికి.. నివాళులర్పించిన మాజీ మంత్రి పల్లె

నల్లమాడ:మే16 (సీమ వార్త):



నల్లమాడ మండలానికి చెందిన టిడిపి సీనియర్ మాజీ ఎంపీటీసీ చదివే వెంకట లక్ష్మమ్మ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి శనివారం వారి స్వగృహానికి వెళ్లి ఆమె మృతి దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దీంతో వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చి కొంత ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే టిడిపి పార్టీ ఆవిర్భావం నుండి సీనియర్ కార్యకర్త రాలుగా పనిచేస్తూ పార్టీకి చేసిన కృషిని కొనియాడారు. టిడిపి పార్టీలో మంచి కార్యకర్త రాలను కోల్పోవడం అత్యంత చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మైలే శంకర్, టిడిపి నాయకులు హాస్పిటల్ డైరెక్టర్ బుట్టి నాగభూషణ్ నాయుడు, రిటైర్డ్ టీచర్ లక్ష్మన్న, మట్రా రాజశేఖర్, పఠాన్ బాబావలి, అరవింద్ బాబు, ఆటో యూనియన్ అధ్యక్షులు కేశవులు, రహిమాన్, యం. నరసింహులు, కే. కిరణ్ కుమార్, జయరాం, అగ్గి రాముడు, డి. కేశవ, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## చెరువుల పునరుద్ధరణకు పకడ్బందీ చర్యలు.

...జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి మే16 (సీమవార్త బ్యూరో) :-



జిల్లాలో నీటి వనరుల సంరక్షణ మరియు సాగునీటి వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో 'జలధార – జలహారతి' పథకం కింద చెరువుల పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్లందరికీ జలవనరుల ప్రత్యేక కార్యదర్శి శశిబుషన్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ లో జలధార జల హరతి పురోగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లా గురించి జిల్లా కలెక్టర్ జలధార జల హరతి పథకంలో నీళ్ళు రాని చెరువులను మొదట ప్రాధాన్యతగా తీసుకొని సప్లయ్ ఛానెల్, ఫీడర్ చానల్స్, చెరువుల డిసిల్టింగ్, పనులను రాబోవు వర్షకాలం లోపల పూర్తి చేసి భూగర్భ జల మట్టాలను పెంచి ఋతు పవనాలు తదుపరి 3 మీటర్ ఉండే విధంగా యుద్ధ ప్రదీపదకంగా చర్యలు చేపట్ట వలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో కార్యనిర్వహక ఇంజనీర్ డి.గురుమూర్తి, గ్రౌండ్ వాటర్ డిడి రాజశేఖరెడ్డి, డ్వామా పిడి విజయ ప్రసాద్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గంగాద్రి , రమణారెడ్డి , ఏపీడీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ డెంగ్యూ దినోత్సవం



**నల్లమాడ:మే16 (సీమ వార్త):**

స్థానిక మండల పరిధిలోని రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కె.పద్మమణి ఆధ్వర్యంలో శనివారం వైద్య సిబ్బంది కలిసి జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి వైయస్ఆర్ సర్కిల్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కె. పద్మమణి మాట్లాడుతూ.. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఫ్రైడే డ్రైడే పాటించాలని, సమాజ భాగస్వామంతోనే డెంగ్యూను నివారించవచ్చునని ఆమె తెలిపారు.అలాగే డెంగ్యూ వ్యాధి లక్షణాలు నివారణ చర్యలు,వాటి జాగ్రత్తలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రామంజులు, డిప్యూటీ హెచ్ ఇ ఓ రామచంద్ర,సూపర్వైజర్ ఎస్ఎం భాష,పార్వతమ్మ, హెల్త్ అసిస్టెంట్ నారాయణ, రామచంద్ర,ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీజీ వెంకటేష్ 76వ జన్మదిన వేడుకలు.



**పెనుకొండ మే16 సీమవార్త.**

ఆర్యవైశ్య లెజెండ్, మాజీ మంత్రివర్యులు, దానశీలి టీజీ వెంకటేష్ గారి 76వ జన్మదినోత్సవం సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక అర్చనలు, కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా యువజన సంఘం అధ్యక్షులు శబరీష్, వాసవి దళ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకాంత్, యాడికి నాగరాజు, సూర్యనారాయణ తదితరులు పాల్గొని శ్రీ టీజీ వెంకటేష్ గారికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన సమాజ సేవలు, ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి అందిస్తున్న సేవలను కొనియాడారు.

## దోమల అరికడితే ప్రజలకు చక్కని ఆరోగ్యం........

- మురుగు నీరు నిల్వ లేకుండా ప్రజల శుభ్రత పాటిస్తే చక్కటి ఆరోగ్యం........



**నంబులపూలకుంట: మే 16 (సీమ వార్త):**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు పరిశుభ్రత పాటించినట్లయితే చక్కని ఆరోగ్యంగా ఉంటారని డిప్యూటీ ఎంపీడీవో మాధవరెడ్డి, వైద్య బాలాజీ నాయక్,దీప్తి పేర్కొన్నారు.స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నంబుల పూలకుంట మండల కేంద్రంలో ప్రపంచ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా పరిశుభ్రతలపై ప్రజలకు అవగాహన కల్పించారు, ఆరోగ్య కేంద్రం నుంచి వైద్య సిబ్బంది ర్యాలీ ప్రదర్శన చేశారు. స్థానిక బస్టాండులో మానవహారం ఏర్పాటు చేసి పరిసరాలు పరిశుభ్రతల పై పూర్తి అవగాహన కల్పించారు, మురుగునీరు వీధుల్లో, ఇంటి పరిసరాలలో నిలువ లేకుండా శుభ్రంగా ఉంచినట్లయితే దోమల నివారణ అరికట్టవచ్చు. దోమల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి వేపాకు పొగ వేసుకున్నట్లయితే దూరమవుతాయన్నారు, అలాగేడెంగ్యూ లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని వైద్య సిబ్బంది పలు సూచనలు తెలియజేశారు. దీంతోపాటు వైద్య సిబ్బంది ప్రతిజ్ఞ చేసి ఆరోగ్య శుభ్రతలపై పలు విషయాలు మాట్లాడారు.కార్యక్రమంలో సిహెచ్ఓ నాగలక్ష్మి, సూపర్వైజర్ మహేశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన: డిప్యూటీ ఎంపీడీవో హాజీ వలి

**నల్లమాడ:మే16 (సీమ వార్త):**



సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని డిప్యూటీ ఎంపీడీవో హాజీవలి సూచించారు.స్థానిక మండల పరిధిలోని చారుపల్లి గ్రామ సచివాలయాన్ని ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం హాజర పట్టికను,రికార్డులను పరిశీలించి,సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు.ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో హాజీవలి మాట్లాడుతూ.. సచివాలయంలో రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేసుకోవాలని, సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని,బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా వేయాలన్నారు.దీంతో సమయపాలన పాటించని ఉద్యోగులపై కఠిన చర్యలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా డెంగ్యూపై అవగాహన ర్యాలీ

- ధర్మవరంలో నిర్వహించిన డెంగ్యూపై అవగాహన ర్యాలీలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్
- పరిశీలించండి -- శుభ్రం చేయండి -- మూతలు పెట్టండి" నినాదాలతో ర్యాలీ
- డెంగ్యూ నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత కీలకం
- పరిశుభ్రతే డెంగ్యూపై ప్రధాన ఆయుధం
- దోమల పెరుగుదల అరికడితేనే డెంగ్యూ నియంత్రణ సాధ్యం
- నిల్వ నీరు లేకుంటే డెంగ్యూ దూరం -- మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం రూరల్ మే 16 సీమవార్త :--**





ధర్మవరం ప్రజల్లో డెంగ్యూపై అప్రమత్తత పెంపొందించేందుకు శనివారం నిర్వహించిన జాతీయ డెంగ్యూ దినోత్సవ అవగాహన కార్యక్రమం ప్రజలను ఆలోచింపజేసేలా సాగింది. డెంగ్యూ నివారణ మనందరి బాధ్యత అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో కాలేజ్ సర్కిల్ వద్ద ప్రారంభమైన ర్యాలీ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి మరియు ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ గారితో కలిసి పాల్గొన్నారు. చెక్ -- క్లీన్ -- కవర్, పరిశీలించండి -- శుభ్రం చేయండి -- మూతలు పెట్టండి అనే నినాదాలతో ప్రజల్లో చైతన్యం కలిగించేలా భారీ ర్యాలీ నిర్వహించారు. ధర్మవరం కాలేజ్ సర్కిల్ నుండి ఏరియా ప్రభుత్వాసుపత్రి వరకు సాగిన ఈ ర్యాలీలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు, యువత మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... డెంగ్యూ వంటి వ్యాధులను పూర్తిగా నివారించాలంటే ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహనతో పాటు వ్యక్తిగత బాధ్యత కూడా ఉండాలని పేర్కొన్నారు. ప్రతి ఇంటి పరిసరాల్లో నిల్వ నీరు లేకుండా చూసుకోవడం, నీటి ట్యాంకులకు మూతలు పెట్టడం, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, వ్యర్థ పదార్థాల్లో నీరు నిల్వ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ... గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య చర్యలను మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వం నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోందని, ప్రతి ఒక్కరూ చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే డెంగ్యూ వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. ర్యాలీ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించే కరపత్రాలను పంపిణీ చేయడంతో పాటు డెంగ్యూ లక్షణాలు, నివారణ చర్యలు, దోమల నిర్మూలనపై ఆరోగ్య శాఖ సిబ్బంది వివరణ ఇచ్చారు. ముఖ్యంగా ఇంటి పరిశుభ్రతే కుటుంబ ఆరోగ్యానికి కవచం అనే సందేశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం కేవలం వైద్య సేవలకే పరిమితం కాకుండా, ముందస్తు అవగాహన కార్యక్రమాలకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఈ కార్యక్రమం మరోసారి స్పష్టం చేసింది.

# మంత్రి ఆధ్వర్యంలో సివిల్ సర్వీస్ అవగాహన సదస్సు

- ఐ.ఎఫ్.ఎస్ సాధించిన కదిరి యువకుడు సాయికి ఘన సన్మానం
- సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో సివిల్ సర్వీస్ అవగాహన కార్యక్రమం
- లక్ష్యం ఉంటే గ్రామీణ యువత కూడా ఐ.ఎఫ్.ఎస్ సాధించగలదు
- లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలి
- గ్రామీణ ప్రాంతాల నుంచి ఐఏఎస్,ఐ.ఎఫ్.ఎస్ సాధించాలనే లక్ష్యంతో ప్రత్యేక శిక్షణ: సత్య కుమార్ యాదవ్

**ధర్మవరం రూరల్ మే 16 సీమవార్త :--**





ధర్మవరం యువతలో సివిల్ సర్వీసుల పట్ల చైతన్యం నింపే లక్ష్యంతో సంస్కృతి సేవా సమితి మరియు లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ధర్మవరం ఎన్జీవో హోమ్స్‌లో నిర్వహించిన సివిల్ సర్వీస్ అవగాహన సదస్సు ఆశయప్రాయంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ గారు, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ గారితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ ద్వారా కోచింగ్ తీసుకుని ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్ ఐ.ఎఫ్.స్ లో ఎంపికైన కదిరికి చెందిన యువకుడు శ్రీ సాయి గౌతమ్‌ను మంత్రి సత్య కుమార్ యాదవ్, శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ... లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ చైర్మన్ లక్ష్మయ్య, సంస్కృతి సేవా సమితి కార్యదర్శి ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి యువత భవిష్యత్తు కోసం చేస్తున్న సేవలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర బిందువుగా నిలిచిన సాయి గౌతమ్ సాధించిన విజయం కేవలం ఒక వ్యక్తిగత విజయమే కాకుండా, గ్రామీణ యువతలో కూడా సివిల్ సర్వీసులను సాధించగల సామర్థ్యం ఉందనే విశ్వాసాన్ని నింపే సంఘటన అని పేర్కొన్నారు. ఒక యువకుడిని ఫోన్‌లో అభినందిస్తే అది వ్యక్తిగత శుభాకాంక్షల వరకే పరిమితం అవుతుంది. కానీ సమాజం ముందుకు తీసుకువచ్చి సన్మానిస్తే అది మరెందరో విద్యార్థులకు ప్రేరణగా మారుతుంది. అందుకే తల్లిదండ్రులు, చిన్నారులు, ఇంటర్ విద్యార్థులు అందరూ పాల్గొనేలా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాం" అని మంత్రి తెలిపారు. లక్ష్యం అనేది ఒక్కసారిగా చేరుకునే గమ్యం కాదని, నిరంతర ప్రయాణమని మంత్రి పేర్కొన్నారు. ఒక ఉద్యోగం వచ్చిన వెంటనే అక్కడే ఆగిపోకుండా, మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలనే తపన ఉండాలని విద్యార్థులకు సూచించారు. గ్రూప్-1లో ఎంపికైన తర్వాత కూడా సాయి గౌతమ్ మరింత ఉన్నత లక్ష్యంగా ఐ.ఎఫ్.స్ ను సాధించడం యువతకు ఆదర్శమని కొనియాడారు. ప్రభుత్వ సేవల్లోకి వెళ్లడం అంటే కేవలం ఉద్యోగం సంపాదించడం మాత్రమే కాదని, సమాజానికి సేవ చేయడానికి వచ్చిన గొప్ప అవకాశమని అన్నారు. ముఖ్యంగా పేద ప్రజలకు సహాయం చేయగల స్థాయికి ఎదగాలంటే క్రమశిక్షణ, దీక్ష, స్పష్టమైన లక్ష్యం అవసరమని పేర్కొన్నారు. సివిల్ సర్వీసుల పట్ల ఆసక్తి ఉన్న యువతకు సహకరించాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా అమ్మాయిల కోసం సంస్కృతి సేవా సమితి ద్వారా ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మంత్రి వెల్లడించారు. ప్రారంభంలో పలువురు ముందుకు వచ్చినప్పటికీ, కఠినమైన శిక్షణ మరియు నియమ నిబంధనల మధ్య ప్రస్తుతం 11 మంది విద్యార్థినులు పట్టుదలతో కొనసాగుతున్నారని తెలిపారు. సెప్టెంబర్ 2024లో ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని రెండేళ్ల లక్ష్యంతో ముందుకు తీసుకెళ్తున్నామని, అందులో తప్పకుండా విజయం సాధించే వారు ఉంటారనే నమ్మకం వ్యక్తం చేశారు. అదేవిధంగా బ్యాంకింగ్ సర్వీసులపై ఆసక్తి ఉన్న యువత కోసం కూడా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. నంద్యాలలోని ఒక ప్రముఖ శిక్షణ సంస్థ సహకారంతో 14 మంది విద్యార్థులకు ఉచితంగా కోచింగ్, వసతి, భోజన సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రారంభంలో వచ్చిన వారిలో ప్రస్తుతం 8 మంది విద్యార్థులు పట్టుదలతో కొనసాగుతున్నారని, విజయాన్ని కలగా కాకుండా సాధించాల్సిన బాధ్యతగా భావించినప్పుడే ఫలితాలు వస్తాయని మంత్రి స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంత యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి, వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ చైర్మన్ డాక్టర్ లక్ష్మయ్య, సంస్కృతి సేవా సమితి కార్యదర్శి ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి, యువత, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# అమరాపురంలో ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ర్యాలీ

**అమరాపురం మే 16సీమవార్త**



మండల కేంద్రంలోని స్థానిక పట్టణ మరియు పలు వీధిలో మండల పరిషత్ అధికారి రామారావు మరియు మండల స్పెషల్ ఆఫీసర్ సయ్యద్ అఫీజ్ ఉల్లా తోటి సిబ్బందితో కలిసి ప్లాస్టిక్ నివారణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత మండల వ్యాప్తంగా గ్రామాలలో ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి శనివారం గ్రామ సచివాలయ కార్యాలయం నుండి ప్లాస్టిక్ నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. అలానే స్వర్ణ ఆంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి మూడో శనివారం ప్రత్యేక టీమ్‌తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసారి "ప్లాస్టిక్ ఫ్రీ స్టేట్" అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి, ప్రజారోగ్యానికి తీవ్ర నష్టం జరుగుతోందని, ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కారణంగా అనేక అనర్థాలు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు, జ్యూట్ బ్యాగులు వంటి పర్యావరణహిత వస్తువులను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి ఎస్ ఎల్ ఎన్ ప్రసాద్, గ్రామ కార్యదర్శి యోగానంద్, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ సన్నక్క అంగన్వాడి కార్యకర్తలు మరియు పారిశుధ్య కార్మికులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన బి ఎమ్మెస్ సాఫ్ట్ వేర్ ఉద్యోగులు

**లేపాక్షి సీమా వార్త మే 16:**



లేపాక్షి ఆలయాన్ని భారతీయ మజ్దూర్ సంఘ్ (బి ఎం ఎస్) సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల జాతీయ కన్వీనర్ కిషోర్ కృష్ణ ఆత్మకూరి కుటుంబ సమేతంగా విచ్చేసి లేపాక్షి శ్రీ వీరభద్ర స్వామి, దుర్గాదేవి ఆశీర్వాద తీసుకున్నారు. కిషోర్ కృష్ణ మాట్లాడుతూ లేపాక్షి శ్రీ వీరభద్ర స్వామి ఆలయం లో ఉన్న వేలాడే స్తంభం ఏడు శిరస్సులు నాగేం ద్రుడు, ఏక శిల నంది విగ్రహం ప్రపంచంలో ఎక్కడ ఇలా లేవు.. ఇక్కడ ఉండటం అది మేము దర్శించు కోవడం చాలా సంతో షంగా ఉంది వారు తెలిపారు. ఇక్కడ ఉన్న ప్రతీ స్తంభం చాలా అద్భుతంగా ఉందన్నారు. వారికి ఆలయ మర్యాదల తో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్య క్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నరసింహమూర్తి, ఆలయ అర్చకులు సింహా స్వామి, హెండోమెంట్ డిపా ర్ట్మెంట్ మల్లి, బిజెపి యువమోర్చా అధ్య క్షులు ఈశ్వర్, బిజెపి యువ నాయకులు అవినాష్ రెడ్డి తదితరులు వారి వెంట ఉన్నారు

# ఎస్.ఎస్.సి లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో మంత్రి మాట - మంతి







- 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులతో మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక చిట్‌చాట్
- విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంత్రిగారు మూమెంట్లు అందించారు.
- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే రేపటి ఐఏఎస్‌లు కావాలి
- ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి కావొద్దు... ప్రతిభకు పూర్తి అండగా ఉంటాం
- ఐఏఎస్, ఐపీఎస్ లక్ష్యాలున్న విద్యార్థులకు ఉచిత శిక్షణ
- ఐఏఎస్, ఐపీఎస్ పై ఆసక్తి ఉన్నవారికిసంస్కృతి సేవా సమితి ద్వారా ఉచిత కోచింగ్, వసతి కల్పిస్తాం
- ఇది అభినందన సభ కాదు... మీ భవిష్యత్తుకు మార్గదర్శక వేదిక కావాలి -- మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం రూరల్ మే 16 సీమవార్త :--

ధర్మవరం నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల నుంచే జాతీయ స్థాయి ప్రతిభావంతులను తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం ఎమ్మెల్యే శ్రీ సత్య కుమార్ యాదవ్ మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులతో శనివారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ప్రత్యేక చిట్ చాట్ కార్యక్రమాన్ని నిర్వహించి, వారి భవిష్యత్తు లక్ష్యాలు, ఉన్నత విద్య అవకాశాలు, పోటీ పరీక్షలపై సుదీర్ఘంగా చర్చించి, విశేష ప్రతిభ కనబరిచిన వారికి మంత్రిగారు మూమెంటోలు అందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... 550 పైగా మార్కులు సాధించడం అనేది సాధారణ విషయం కాదు. ఇది మీ కష్టానికి, మీ తల్లిదండ్రుల త్యాగాలకు, ఉపాధ్యాయుల నిబద్ధతకు నిదర్శనం అని అభినందించారు. విద్యార్థుల విజయానికి కారణమైన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన మంత్రి, పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచుతూ వారిని లక్ష్యసాధన వైపు నడిపిస్తున్న తల్లిదండ్రులను కూడా అభినందించారు. తాను విద్యార్థి దశలో చదువులో అత్యుత్తముడు కాదని, చదువు తక్కువ -- అల్లరి ఎక్కువ గా ఉండేదాన్నని సరదాగా చెప్పిన మంత్రి, ప్రతి ఒక్కరి జీవితంలో ఒక లక్ష్యం ఉండాలని, రాజకీయాలు కూడా ప్రజాసేవకు గొప్ప వేదికేనని పేర్కొన్నారు. అయితే నేటి తరం విద్యార్థులు మరింత ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని దేశానికి సేవ చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ కు ఎంపికైన సాయి గౌతమ్‌ను విద్యార్థులకు ఆదర్శంగా పరిచయం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకుని కష్టపడి సివిల్స్ సాధించిన ఆయన ప్రయాణం ప్రతి విద్యార్థికి స్ఫూర్తినివ్వాలని మంత్రి పేర్కొన్నారు. లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ ద్వారా శిక్షణ పొంది విజయాన్ని అందుకున్న సాయి గౌతమ్‌ను ప్రత్యేకంగా సన్మానించారు. అలాగే లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ ప్రతినిధులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన ముఖ్య ఉద్దేశం కూడా విద్యార్థులకు చిన్న వయస్సు నుంచే సివిల్స్ వంటి ఉన్నత లక్ష్యాలపై అవగాహన కల్పించడమేనని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే ధర్మవరం నియోజకవర్గం నుంచి ఎంపిక చేసిన డిగ్రీ విద్యార్థులకు సంస్కృతి సేవా సమితి సహకారంతో ఉచిత సివిల్స్ కోచింగ్, వసతి సదుపాయాలు కల్పిస్తున్నామని, కొంతమంది బ్యాంకింగ్ రంగ ఉద్యోగాల కోసం ప్రత్యేక శిక్షణ పొందుతున్నారని తెలిపారు. సివిల్స్ కావాలంటే కేవలం తెలివితేటలు సరిపోవు... ఏకాగ్రత, క్రమశిక్షణ, చిత్తశుద్ధి, నిరంతర శ్రమ కూడా అవసరం అని మంత్రి పేర్కొన్నారు. అందుకే ఇకపై పదో తరగతి నుంచే ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి, ఇంటర్మీడియట్ నుంచి డిగ్రీ వరకు ప్రత్యేక మార్గదర్శకత్వంతో తీర్చిదిద్దే ప్రణాళికను అమలు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మంత్రి విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. చాలామంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావాలి అని చెప్పడంపై స్పందించిన ఆయన, భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్, డేటా అనలిటిక్స్, స్పేస్ ఇంజినీరింగ్ వంటి అనేక రంగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని వివరించారు. 99 శాతం మార్కులు సాధించే ప్రతిభ మీలో ఉంది... మీరు ఎందుకు కేవలం ఒకే రంగానికి పరిమితం కావాలి? అంటూ విద్యార్థుల్లో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపారు. ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత లక్ష్యాలు కలిగిన విద్యార్థులకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి కాకూడదు. నా సంస్కృతి సేవా సమితి ద్వారా ఉచిత శిక్షణ, వసతి సదుపాయాలు కల్పిస్తాను. భవిష్యత్తులో ఏ దశలోనైనా మీకు అవసరమైన సహాయం అందించేందుకు నేను ఎప్పుడూ సిద్ధంగా ఉంటాను అని మంత్రి భరోసా ఇచ్చారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు భోంచేశారు.

# వాల్మీకి విగ్రహానికి పాలాభిషేకం చేసిన మంత్రి

- మహర్షి వాల్మీకి ఆశయాలు సమాజానికి మార్గదర్శకం
- వాల్మీకి సమాజ అభివృద్ధికి అండగా ఉంటాం
- మహర్షి వాల్మీకి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి
- వాల్మీకి కళ్యాణ మండపం నిర్మాణానికి సహకారం అందిస్తాం -- మంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ





ధర్మవరం రూరల్ మే 16 సీమవార్త :


ధర్మవరం పట్టణంలోని లక్ష్మి చెన్నాకేశవపురం ప్రాంతం శనివారం ఆధ్యాత్మిక, సామాజిక చైతన్యానికి ప్రతీకగా మారింది. వాల్మీకి సోదరుల ఆహ్వానం మేరకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్, నూతనంగా ప్రతిష్ఠించిన మహర్షి వాల్మీకి విగ్రహాన్ని సందర్శించి ప్రత్యేక పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో మహర్షి వాల్మీకి మహిమాన్విత సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. రామాయణం వంటి యుగయుగాల మహాకావ్యాన్ని ప్రపంచానికి అందించి, ధర్మం, నీతి, సత్యం అనే విలువలను మానవ సమాజానికి పరిచయం చేసిన మహర్షి వాల్మీకి గారి పాత్ర అపూర్వమని మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతకు వాల్మీకి మహర్షి మార్గదర్శకులని, ఆయన ఆలోచనలు నేటి తరాలకు కూడా ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ సందర్భంగా వాల్మీకి సోదరులు మంత్రిగారిని కలిసి ధర్మవరం పట్టణంలో వాల్మీకి కళ్యాణ మండపం నిర్మాణానికి స్థలం కేటాయించాలని, అలాగే ఎస్టీ వర్గ పునరుద్ధరణ అంశంలో ప్రభుత్వ సహకారం అందించాలని వినతిపత్రం సమర్పించారు. వారి అభ్యర్థనలను శ్రద్ధగా ఆలకించిన మంత్రి సత్య కుమార్ యాదవ్ వాల్మీకి సామాజిక వర్గ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున తగిన సహకారం అందించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమాజంలోని ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా, వారి ఆత్మగౌరవాన్ని కాపాడేలా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. వాల్మీకి సమాజం విద్య, ఉపాధి, సామాజిక పరంగా మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ వారికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, స్థానిక వాల్మీకి సంఘ నాయకులు, పూలకుంట మహేష్, పోతుకుంట రాజు, చీమల నాగరాజు, చీమల రామాంజి, చిన్న లింగమయ్య, బోయ వేణు, కార్యకర్తలు, యువత, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## లేపాక్షి దేవాలయ పరిసరాల్లో డ్రోన్ నిఘా : సీఐ జనార్ధన్

లేపాక్షి సీమా వార్త మే 16:



లేపాక్షి దేవాలయానికి భారీగా భక్తులు, పర్యాటకులు ప్రతిరోజు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. నేపథ్యంలో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు.. లేపాక్షి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు ప్రత్యేక



డ్రోన్ నిఘా నిర్వహించారు. హిందూపురం రూరల్ సర్కిల్ సీఐ జనార్ధన్ ఆధ్వర్యంలో లేపాక్షి ఎస్ఐ నరేంద్ర, పోలీస్ సిబ్బంది కలిసి దేవా లయ పరిసర ప్రాంతాలు, పార్కింగ్ ప్రదేశాలు, ప్రధాన రహదారులు, రద్దీ ప్రాంతాల్లో డ్రోన్ సర్వైలెన్స్ చేపట్టారు. భక్తుల రాకపోకలను పర్యవేక్షించడం, ఎలాంటి అవాంఛ నీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం, ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా చర్యలు చేపట్టడం, శాంతి భద్రతల పరిస్థి తిని సమర్థవంతంగా నిర్వహించడం, ఈ డ్రోన్ నిఘా ముఖ్య ఉద్దేశ్యమని సి ఐ జనార్ధన్ తెలిపారు.

ప్రజలు పోలీసులకు సహకరించి, అనుమా నాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించిన వెంటనే సమీప పోలీసులకు సమాచారం అందిం చాలని సిఐ సూచించారు.

## జీతాలు ఇస్తారా -లేదా? కళ్ళకు గంతలు కట్టుకొని సత్యసాయి కార్మికులు నిరసన




నల్లమాడ:మే16(సీమవార్త):

సత్యసాయి తాగునీరు సరఫరా కార్మికుల సమ్మెలో భాగంగా శనివారం12వ రోజు మండల కేంద్రమైన నల్లమాడలోని సత్యసాయి తాగునీటి పంపు హౌస్ వద్ద కళ్ళకు గంతలు కట్టుకొని సత్యసాయి కార్మికులు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ..గత ఐదు నెలల తమకు బకాయిపడ్డ జీతాలు ఇవ్వకుంటే కుటుంబ పోషణ ఎలా?అని ప్రశ్నించారు.ప్రభుత్వం వెంటనే వేతన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.దీంతో రోజుల తరబడి ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా పట్టించుకుని తమ సమస్యలను తీర్చాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో కార్మికులు నేసే వెంకటేష్,శంకర్,శామీర్ టి.సాయినాథ్,తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి వాటర్ సప్లై కార్మికుల సమ్మెకు వైయస్సార్సీపి మద్దతు

12వ రోజుకు చేరిన కార్మికుల సమ్మె - బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్..



పుట్టపర్తి మే16 (సీమవార్త బ్యూరో) :-

శ్రీ సత్యసాయి తాగునీటి పథక కార్మికుల నిరవధిక సమ్మెకు వైఎస్సార్సీపీ నాయకులు సంఘీభావం తెలిపారు. శనివారం సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గత ఐదు నెలలుగా బకాయి పడిన వేతనాలు వెంటనే చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అలాగే శ్రీ సత్యసాయి తాగునీటి పథకాన్ని జడ్పీలో విలీనం చేయకుండా ప్రత్యేక బోర్డు ద్వారానే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ కొత్తచెరువు మండలంలోని శ్రీ సత్యసాయి పంప్ హౌస్ వద్ద కార్మికులు చేపట్టిన ధర్నాకు వైఎస్సార్సీపీ నాయకులు మద్దతుగా పాల్గొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ నాయకులు ధర్నాలో పాల్గొని కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ నాయకుడు ఆవుటల రమణారెడ్డి మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ తాగునీటి పథకం ద్వారా వేలాది గ్రామాలు, వందలాది మండలాలకు తాగునీరు అందుతుందని తెలిపారు. లక్షలాది మంది దాహార్తిని తీర్చుతున్న ఈ పథకాన్ని కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు. గతంలో యువగళం పాదయాత్ర సందర్భంగా ఈ పథకాన్ని దత్తత తీసుకుంటానని చెప్పిన మంత్రి నారా లోకేష్, ఇప్పుడు 2026-27 బడ్జెట్‌లో ఈ పథకానికి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ పరిస్థితిని చూస్తుంటే పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే ప్రయత్నం జరుగుతున్నట్లు అనిపిస్తోందని విమర్శించారు. కార్మికులకు వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలని, తాగునీటి సరఫరాలో ఇప్పటికే అనేక గ్రామాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో కార్మికులు, ప్రజలకు మద్దతుగా వైఎస్సార్సీపీ పార్టీ తరపున ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల కన్వీనర్ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డప్ప రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రటరీ పాదయాత్ర శంకర్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఎం. నారాయణ, నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షుడు కొండారెడ్డి, డాక్టర్ హనుమంత రెడ్డి, రవీందర్ రెడ్డి, చంద్రాయుడు, ఆలకుంట్ల అశ్విని, ప్రభావతమ్మ, భాస్కర్, రామాంజినేయులు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాయపడిన ఉపాధి కూలీలకు 10 లక్షల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలి ------- వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్





లేపాక్షి సీమ వార్త మే 16 :

మండలంలోని లేపాక్షి గ్రామ పంచాయితీ పరిధిలోని గొంగటి పల్లి గ్రామంలో ఈ నెల 10వ తేదీ ఆదివారం ఉదయం సుమారు 8:30 గంటల సమయంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు వెళ్లేందుకు ఆటోలో బయలు దేరిన ఉపాధి హామీ ముగ్గురు కూలీలు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఘటన చోటుచే సుకుంది.వివరాల్లోకి వెళితే గొంగటిపల్లి గ్రామం చివరలో ఉపాధి పనులకు వెళ్లేందుకు ఆటో ఆగి ఉండగా, అప్పటికే ఆటో డ్రైవర్‌తో పాటు ఒక ఉపాధి హామీ కూలీలు, ఒక యువ కుడు ఆటోలో ఉన్నారు. అదే సమ యంలో చిలమ త్తూరు వైపు నుండి అతివేగంగా వచ్చిన కారు నిలిపి ఉన్న ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమా దంలో ఆటోలో ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా, ఆటో ముందు, వెనుక భాగాలు పూర్తిగా దెబ్బతిని నుజ్జుగా మారింది.ఈ సంఘ టన జరిగిన సమయంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు కోనసీమ అమలా పురంలో జరుగుతుం డటంతో బాధితులను వెంటనేపరామర్శించేందుకు వీలు కాలేదు. అనంతరం ఈరోజు ఉదయం 11 గంటలకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి ప్రవీణ్ కుమా ర్, జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీ నారాయణ, పి. నరసింహప్పలు బాధితులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

అలాగే ఉపాధి పనుల ద్వారా గాని, ప్రమాదానికి కారణ మైన కారు యజమా ని ద్వారా గాని ఎటువంటి ఆర్థిక సహాయం అందిందా అనే విషయాన్ని బాధితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం లేపాక్షి ఎస్సై నరేంద్రను కలిసి కేసుకు సంబంధించిన వివరాలను తెలుసు కున్నారు.ఈ సంద ర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఫిరంగి ప్రవీణ్ కుమార్ మాట్లాడు తూ బాధితులకు ఇప్పటివరకు ఎటువంటి సహాయ సహకారాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బాధి తులకు రూ.10 లక్షల నష్టపరిహారం అందించడంతో పాటు మెరుగైన వైద్య సేవలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బాధి తులు ఎంతకాలం బెడ్ రెస్ట్ తీసుకుంటే అంతకాలానికి సంబం ధించిన ఉపాధి కూలీ డబ్బులను ఎంపీడీవో ప్రత్యేకంగా మంజూరు చేయాలని అధికారు లను కోరారు. లేనిపక్షంలోబాధితుల తరఫున వ్యవసాయ కార్మిక సంఘం దశలవారీ ఆందోళ నలు చేపట్టి వారికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నరసిం హప్ప, లక్ష్మీ నారాయణ, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన



**మడకశిర మే 16 సీమ వార్త**

రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఏపీ పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ మడకశిర డిపో కమిటీ ఆధ్వర్యంలో మడకశిర డిపో యూనిట్ల వద్ద ఎర్ర బ్యాడ్జీలతో నిరసనలు, గేట్ మీటింగ్ నిర్వహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపడుతున్న విద్యుత్ బస్సుల వలన ఆర్టీసీ సమస్త పూర్తిస్థాయిలో నిర్వీరం అవుతుంది .కాబట్టి తక్షణమే ఆర్టీసీ సమస్త నందు ఉద్యోగ నియమకాలను ప్రవేశపెట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వం నుండి రావలసిన డిఏ బకాయిలను డీఏ లను వెంటనే ఇవ్వాలని, మెకానికులు కండక్టర్లు, డ్రైవర్లపై, డిపిటివోలు , డిపో మేనేజర్లు అక్రమ ఛార్జి షీట్ అందజేసి వార్షిక ఇంక్రిమెంట్లను కోత విధానాన్ని మానుకోవాలని సకాలంలో వార్షిక ఇంక్రిమెంట్లు పి టీడీ ఉద్యోగులకు అందరికి కలపాలని , కాలం చెల్లిన బస్సు స్థానాల్లో కొత్త బస్సులను అందజేయాలని , కాలం చెల్లిన బస్సు స్థానాలలో సర్వీసులు కూడా తొలగించే విధానాన్ని మానుకోవాలని తద్వారా ప్రయాణికుల కోసం కలుగుతుందని డిపో సెక్రటరీ పి రంగనాథ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి నరసింహ మూర్తి, డిపో కోశాధికారి జే ప్రకాష్ నాయుడు , జి దాసప్ప , వి. కే. మూర్తి, ఎస్ రమేష్ గ్యారేజ్ సభ్యులు ఉజ్జయినప్ప, మహేష్, నూర్, గంగరాజు, శ్రీనివాసులు, పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా అధికారులు కృషి చేయాలి. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



**మడకశిర మే 16**

నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటికి సమస్య లేకుండా విద్యుత్ అధికారులు పని చేయాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విద్యుత్ అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని బాలాజీ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విద్యుత్ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు ఈ ఈ, ఏ డి ఈ, ఏఈ లతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి, వేసవిలో ఎండల తీవ్రత దృష్ట్యా రైతులకు సాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, కాలిపోయిన లేదా మరమ్మతుకు గురైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏమాత్రం ఆలస్యం చేయకుండా సకాలంలో రైతులకు అందించాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు కన్వీనర్లు లక్ష్మీ నరసప్ప, తిప్పే స్వామి, ఈరన్న, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, నరేష్ కన్నా, మద్దన కొండప్ప తదితరులు పాల్గొన్నారు

## పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను ఉపసంహరించుకోవాలి!. సిపిఎం

**కదిరి మే 16 సీమ వార్త.**



లిపెంచిన పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ శనివారం కదిరి అంబేద్కర్ సర్కిల్ నుండి ఇందిరాగాంధీ సర్కిల్ వరకు ఆటోకు తాడికట్టుకొని లాగుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి ఎల్ నరసింహులు మాట్లాడుతూ పెట్రోల్ పైన డీజిల్ పైన కేంద్ర ప్రభుత్వం మూడు రూపాయలు పెంచి సామాన్య మధ్యతరగతి ప్రజలపై భారం మోపిందన్నారు. ఇరాన్, అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధం చూపిస్తూ ఆయిల్ సంక్షోభం ఉందని ధరలు పెంచటాని సిపిఎం పార్టీగా వ్యతిరేకిస్తున్నాం. నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజలు బ్రతకటానికి చాలా ఇబ్బంది పడుతుంటే ఐదు రాష్ట్రాల ఎన్నికల అయిన తర్వాత ధరలు పెంచడం సమంజసం కాదని అన్నారు. పెంచిన పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని లేని పక్షంలో దశలవారీగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు జగన్మోహన్. రామ్మోహన్. బాబ్జాన్ సాంబశివ . శంకర్ రెడ్డి సుధాకర్ రెడ్డి. నారాయణ రమేష్ మహిళా సంఘం నాయకులు శాంతి బాయ్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎంపీటీసీ సభ్యురాలు చదివే వెంకట లక్ష్మమ్మ మృతి

**....నివాళులర్పించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

**నల్లమడ మే 16 సిమ వార్త**



నల్లమాడ మండల కేంద్రానికి చెందిన టిడిపి నాయకురాలు మాజి ఎంపీటీసీ చదివే వెంకట లక్ష్మమ్మ అనారోగ్య కారణంగా నిన్నటి రోజున మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి శనివారం ఉదయం గ్రామానికి చేరుకుని పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల కన్వీనర్ మైలే శంకర్, హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, రిటైర్డ్ టీచర్ లక్ష్మన్న, మట్ర రాజశేఖర్, పఠాన్ బాబావలి, అరవింద్ బాబు, ఆటో యూనియన్ అధ్యక్షులు కేశవులు, రహిమాన్, ఎం నరసింహులు, కే కిరణ్ కుమార్, జయరాం, అగ్గి రాముడు, డి కేశవ, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నడిచి..చంద్రన్న పిలుపు ఆచరించి..!!





**పెనుకొండ మే 16 సీమ వార్త.**

మన ఇంటి నుంచి, మన గ్రామ నుంచి ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దామని, కాలుష్యాన్ని నివారించి, భావితరాలకు ఆస్తులే కాదు ఆరోగ్యాన్ని కూడా ఇద్దామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ కవర్లను, వస్తువుల వాడాకానికి దూరంగా ఉండాలని అన్నారు. చెత్త మీద పన్ను రద్దు చేసి, అదే చెత్తతో సంపద సృష్టిస్తున్న ఘనత సీఎం చంద్రబాబునాయుడిదన్నారు. పెనుకొండ పట్టణంలోని గాంధీ సర్కిల్ లో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర కోసం సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. ప్రజల ఆరోగ్యానికి, గ్రామాల్లో పరిశు భ్రతకు సీఎం చంద్రబాబు ప్రాధాన్యమిస్తూ స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్లాస్టిక్ వినియోగంతో అటు ఆరోగ్యం, ఇటు పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటోందన్నారు. ఇళ్లోకి, గ్రామాల్లోకి ప్లాస్టిక్ కవర్లు, ఇతర వస్తువులు రాకుండా చేయడంలో మహిళలే కీలకమన్నారు. మన భావితరాలకు ఆస్తులతో ఆరోగ్యాన్ని కూడా ఇవ్వాలని పిలుపునిచ్చారు. గత పాలకులు చెత్త మీద పన్ను వేసి, ప్రజలపై ఆర్థిక భారంగా మోపారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే చెత్త పన్ను రద్దు చేసి, అదే చెత్త ద్వారా సంపద సృష్టిస్తున్నారన్నారు. చెత్తతో వర్మీ కంపోస్ట్, ఇతర సేంద్రీయ ఎరువులను తయారు చేస్తున్నారన్నారు. స్వచ్ఛ రథాల ద్వారా ప్లాస్టిక్, ఇనుము, ఇతర వ్యర్థాలు సేకరించి, ప్రజలకు నిత్యావసర సరుకులు అందజేస్తున్నారన్నారని మంత్రి సవిత తెలిపారు. ప్రజలంతా ప్లాస్టిక్ నివారణకు సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రతి షాపు వద్ద మున్సిపల్ అధికారులు ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను తెలిపే ఫ్లేక్సీలు, స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని మంత్రి సవిత ఆదేశించారు.

**ప్రకృతి వ్యవసాయంతో మేలు**

క్యాన్సర్, ఇతర దీర్ఘకాలిక రోగాలతో మనుషుల ప్రాణాల పోవడంలో ప్లాస్టిక్ తో పాటు అతిగా ఎరువుల వాడకం కూడా కారణమని మంత్రి సవిత తెలిపారు. ప్రకృతి వ్యవసాయంతో పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలుగుతుందన్నారు. ప్రభుత్వం సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సాహిస్తోందన్నారు. సేంద్రీయ ఉత్పత్తులకు మార్కెట్ మంచి డిమాండ్ ఉందని, తద్వారా అధిక లాభాలు ఆర్జించాలని ఆకాంక్షించారు. జంక్ ఫుడ్ కారణంగా క్యాన్సర్ వ్యాపిస్తోందని, తల్లిదండ్రులు తమ బిడ్డలను ఇటువంటి ఆహార పదార్థాలకు దూరంగా ఉంచాలని మంత్రి సవిత సూచించారు. చెత్తను ఎక్కడి పడితే అక్కడ పడేయకుండా, ఇంటికి వచ్చే పారిశుధ్య కార్మికులకు తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలన్నారు. స్వచ్ఛ పెనుకొండ బాధ్యత పట్టణ ప్రజలందరిదీనని స్పష్టంచేశారు. అనంతరం గాంధీ సర్కిల్ లో మానవ హారంగా ఏర్పడి, ప్రతిజ్ఞ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వాడకానికి దూరంగా ఉంటామని మానవ హారంలో పాల్గొన్నవారితో మంత్రి సవిత ప్రతిజ్ఞ చేయించారు.

**నడిచి... చంద్రబాబు పిలుపును ఆచరించి...**

నా దేశం - నా బాధ్యత కింద ప్రతి ఒక్కరూ పొదుపు మంత్రం పాటించాలని పిలుపునిచ్చిన సీఎం చంద్రబాబు మాటలను మంత్రి తూచ తప్పకుండా పాటించారు. పెనుకొండ పట్టణంలోని గాంధీ సర్కిల్ లో నిర్వహించిన స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి సవిత తన క్యాంపు కార్యాలయం నుంచి నడుచుకుంటూ వెళ్లి పాల్గొన్నారు. ఎటువంటి వాహన శ్రేణిని వినియోగించకుండా, మంత్రి సవిత ఈ కార్యక్రమంలో పాల్గోనడంపై సర్వత్రా అభినందనలు వ్యక్తమయ్యాయి. అంతకుముందు పట్టణంలోని షాపులు, తోపుడు బండ్ల వద్దకు గుడ్డతో తయారు చేసిన క్యారీ బ్యాగ్ లను అందజేశారు. ప్లాస్టిక్ కవర్లకు బదులు కాటన్ వస్త్రాలతో తయారు చేసిన క్యారీ బ్యాగులివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అలీబాబా 5 మంది దొంగలు..!!

**పుట్టపర్తి డెస్క్ ,--- సీమవార్త ):**



అమ్మో....ఏకంగా రూ.2 కోట్ల విలువైన కియా కార్ల పరికరాలు మాయం చేశారు.అయినా వీళ్లు దొంగలు కాదు..కంపెనీలో పనిచేస్తున్న చిరుద్యోగులు, ముగ్గురు పురుషులు, ఇద్దరు మహిళలు కోటరిగా మారి ఎలాగైనా కోట్లలో సులువుగా సంపాదించాలని ఆలోచించారు. తమ తెలివికి పదును పెట్టి ఇన్వాయిస్ తయారు చేసి చట్టం కళ్ళు, ఎవరికి తెలియకుండా గుట్టుచప్పుడు కాకుండా సెక్యూరిటీ కళ్ళు కప్పి అసాధ్యులు, అఖండులు అనిపించుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. గుట్టూరు సమీపంలోని కియా అనుబంధ సంస్థలో సాయికిశోర్, యలమకూరి మల్లికార్జున, చిగిచెర్ల లోకేష్ అనే వారితో పాటు కందచారం రాధ, గుండా సరిత అనే ఇద్దరు మహిళామణులు కియా అనుబంధ సంస్థ ఏపి ఎం ఎం ఎస్. ఎంటర్ప్రైజెస్ లిమిటెడ్ లో చిరుద్యోగులు పనిచేస్తున్నారు. ఈ బృందం తెలివిగా సంస్థ ఔట్ పాసులు,ఇన్వాయిస్ లు నకిలీవి ఎవరు గుర్తించ లేనంత బాగా తయారు చేశారు.అవకాశం ఉన్న ప్రతిసారి తెలివిగా కారు విడిభాగాలు ఒక్కొక్కటిగా వాహనాల్లో నకిలీ రికార్డులతో గేట్ దాటించారు.ఎంతో విలువైన బ్రాండెడ్ విడిభాగాలకు మంచి డిమాండ్ ఉండడంతో సుమారు 18000. వరకు విడిభాగాలు ( ముడిసరుకు) ను ఇతర ప్రైవేట్ కార్ల కంపెనీలకు తరలించి సొమ్ము చేసుకున్నారు. వారు పరికరాలపై ముద్రించిన కంపెనీ పేరును తొలగించి అమ్మకం చేసుకున్నారు. ఈ వ్యవహారం చాలా రోజులుగా జరుగుతున్నా ఎవరికి అనుమానం రాకుండా నిందితులు వ్యవహరించారు.కాగా సంస్థ అంతర్గత ఆడిటింగ్ లో పరికరాల ఉత్పత్తికి, రవాణాకు, ఆదాయానికి భారీ వ్యత్యాసం ఉన్నట్లు తేటతెల్లం అయింది.సంస్థ ప్రతినిధి సంగ్ హున్ కిమ్, (కొరియా దేశం) పోలీసులకు ఫిర్యాదు చేసింది.స్పందించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రార్థించారు.

ఈ కేసును సబ్ ఇన్స్పెక్టర్ రాఘవయ్య విచారిస్తున్నారు. బి ఎన్ ఎస్. 316 నమ్మకద్రోహం/ సంస్థ ఆస్తుల దుర్వినియోగం బి ఎన్ ఎస్. 318 మోసం (చీటింగ్ ), తప్పుడు పత్రాలు ఉపయోగించి లాభం పొందడం 3/(5), ఒకటికంటె ఎక్కువ మంది కలిసి నేరం చేయడం సెక్షన్ ల కింద కేసు నమోదు చేశారు. కేసు తీవ్రత ను పెంచింది. పోలీసుల ఎఫ్ ఐ ఆర్. మేరకు సంస్థ ఆస్తుల అక్రమ వినియోగం నకిలీ బిల్లులు, చట్టవిరుద్ధంగా మెటీరియల్ అక్రమ రవాణా, కంపెనీకి జరిగిన ఆర్థిక నష్టం కుట్రపూరిత చర్యలు వంటి తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి.దర్యాప్తులో ఆధారాలు నిరూపితమైతే క్రిమినల్ చర్యలు, అరెస్టులు, కోర్టు విచారణ జరగవచ్చని న్యాయనిపుణులు అంటున్నారు.

# యువతే దేశానికి బలమైన శక్తి..!!

**పుట్టపర్తి మే 16 సీమ వార్త.**





యువత మేలుకో సమయం విలువ తెలుసుకో చెడు మార్గాలను వీడి ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లి విజయం సాధించాలని జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. యువత దేశానికి బలమైన శక్తి..సరైన దిశానిర్దేశంతో యువత ముందుకుసాగాలి.అభివృద్ధి సాధ్జించాలని ఆయన కోరారు. సికెపల్లి లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "స్ఫూర్తి " పేరుతో యువతలో చైతన్యం నింపేందుకు ఫ్రెండ్లీ పోలీసింగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ఎస్పీ ప్రారంభించారు. ఇందులో సికె పల్లి, రామగిరి , కనగానపల్లి మండలాల నుండి 54 టీములు పాల్గొన్నారు.ఇందులో గెలుపొందిన మొదటి బహుమతి రూ 40 వేలు.రెండో బహుమతి 30, వేలు.తృతీయ బహుమతి 20, వేలు, కన్సోలేషన్ బహుమతి 10, వేలు అందజేయనున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కులాలు మతాలు రాజకీయాల పేరుతో యువత వేరు కావద్దు, సమాజ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో ముఖ్యమైనదని తెలియజేశారు. ప్రపంచంలోనే అన్ని దేశాల కంటే యువత ఎక్కువగా మన దేశంలోనే ఉన్నారని, యువత గంజాయి, మద్యం లాంటి దుర్వాసనాలకికి దూరంగా ఉండడం చాలా అవసరం అని సూచించారు. మహిళల బాలికల జోలికి వెళ్లి పోక్సో కేసులలో చిక్కుకుంటున్నారని తెలియజేశారు. సమయం ఎంతో విలువైనదని వృధా చేసుకోకుండా ఉన్నతమైన లక్ష్యాలతో ముందుకెళ్లాలన్నారు. సమిష్టి క్రీడలతో ఏదైనా సాధించవచ్చు అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో యువత పోలీసులకు సహకరించాలని పిలుపునిచ్చారు. యువతలో చైతన్యం నింపి సన్మార్గంలో పయనించేలా చేసేందుకు రామగిరి సర్కిల్ లో ఉన్న మండలాల క్రీడాకారులకు ఇటువంటి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని రామగిరి సర్కిల్లోని సిఐ మహమ్మద్ అలీ, ఎస్సైలు సత్యనారాయణ, మహమ్మద్ రిజ్వాన్ ,, ప్రదీప్ సహకారం అందించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.

# పాపాగ్నిని పరిరక్షిద్దాం రండి..!!







**.....పాపాగ్ని నదీ నడక - పాపాగ్ని కోసం కార్యాచరణ: పాపాగ్నిని పరిరక్షిద్దాం రండి.**

**పాపాగ్ని నదిలో 8 కీ, మీ, నడక సాగించిన... ఫౌండేషన్ ఫర్ ఎకలాజికల్ సెక్యూరిటి సంస్థ.**

**అద్భుతమైన జీవవైవిధ్యం కలిగింది పాపాగ్ని నదీ ప్రాంతం.**

**తనకల్లు మండలం కొర్తి కోట నుంచి నంబుల పూలకుంట మండలం సార గుండ్లపల్లి వరకు నడక యాత్ర.**

నంబులపూలకుంట: మే 16 (సీమ వార్త)

పాపాగ్ని నదీ పరిసరాలను పరిశీలించి, పరిరక్షణకు అందరూ కదిలిరావాలని పిలుపునిచ్చారు. ఎఫ్ఈఎస్ సంస్థ అధ్వర్యంలో పాపాగ్ని నదీ పరిరక్షణకు తనకల్లు మండలం కొర్తికోట నుండి 16 మే 2026 వ తేది శనివారం ఉదయం 6:00 గంటలకు ప్రారంభమైన పాపాగ్ని నదీ నడక పాపాగ్ని నదిలోనే 8 కిలో మీటర్లు సాగి, నంబులపూలకుంట మండలం సారగుండ్లపల్లె వద్ద ముగిసింది. నదీ నడక కార్యక్రమాన్ని ప్రారంభించిన తనకల్లు తహసీల్దార్ శ్రీ క్రాంతి కుమార్ మాట్లాడుతూ, పాపాగ్ని నదీ పరివాహక ప్రాంతంలో అన్ని పల్లెలూ ఒక విశిష్టతను కలిగి ఉన్నాయని, ఏదో ఒక చెట్టు పేరు, చెరువుపేరు లేదా కులం పేర్లతో పల్లెలు వెలశాయని, వీటికి, ప్రజల ఆచార వ్యవహారాలకు, సంస్కృతికి అవినాభావ సంబంధం ఉంది అని వివరించారు. అలాగే ఈ ప్రాంతం వివిధ భౌగోళిక, శీతోష్ణస్థితుల వల్ల కరువుప్రాంతంగా ఉంటోందని, అయితే ప్రభుత్వం హంద్రీ నీవా కాలువలద్వారా చెరువులను నింపి ఈ ప్రంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన ఫౌండేషన్ ఫర్ ఎకలాజికల్ సెక్యూరిటీ సంస్థ ప్రతినిధి భక్తర్ వలి గారు మాట్లాడుతూ, పాపాగ్ని నది కర్నాటక రాష్ట్రం చిక్కబళ్ళాపూర్ జిల్లా నందికొండల్లో పుట్టి అన్నమయ్య, శ్రీసత్యసాయి, కడప జిల్లాలమీదుగా 180 కిలోమీటర్లు ప్రవహించి కమలాపురం వద్ద పెనానదిలో కలుస్తోంది అని అన్నారు. నది పర్యావరణాన్ని (ఎకాలజీ) అర్థం చేసుకోవడం, నది పరిసరాల్లో ఉన్న జీవ వైవిధ్యాన్ని అర్థం చేసుకుని, దాన్ని నమోదుచేయడం, నది పరిసరాల్లో ఉన్న అడ్డంకులను గుర్తించి, అర్థం చేసుకోవడం, నది పట్ల ప్రజలకు ఉన్న అభిప్రాయాన్ని అర్థం చేసుకుని, పాపాగ్ని నది సంరక్షణపై అవగాహన కల్పించడం ఈ నదీ నడక ముఖ్య ఉద్దేశ్యం. ఈ సమయంలో ఉదయం వేళ వినిపించిన ప్రకృతి స్వరాలు, ముఖ్యంగా పక్షుల మధురమైన కిలకిలారావాలు, వీచిన శీతల గాలుల ధ్వనులను గుర్తించారని పేర్కొన్నారు. ఏనదికీ లేని విశిష్టత పాపాగ్ని నదికి ఉంది. మొత్తం దాదాపు 6 లక్షల చదరపు హెక్టార్ల విస్తీర్ణం ఉన్న నదీ పరివాహక ప్రాంతంలో 36% వరకూ అడవులు, కొండలు, గుట్టలు, వాగులు, వంకలు, చెరువులు, కుంటలు ఉన్నాయి. ఈప్రాంతం సవానా గడ్డిభూములప్రాంతం, అందుకే పశుజీవాల పెంపకం అద్భుతంగా పెరుగుతోంది అని అన్నారు. ఈప్రాంతంలో ఉన్న కొండలు, గుట్టలు, చెరువులు, కుంటలు, వాగులు,



వంకలు మొదలైన ఉమ్మడిభూములవల్ల వ్యవసాయం, పంటలసాగు, పశుజీవాలపెంపకం, చిన్న కొండ ఉత్పత్తుల సేకరణ, నీటి సంగ్రహణ, నీటినిల్వ, భూగర్భజలాల పెంపు మొదలైన పర్యావరణ, జీవనోపాధి ప్రయోజనాలు పొందుతున్నారు. ఈ ఉమ్మడివనరులను అగ్ని, ఇతర ప్రమాదాలు, అక్రమ భూవినియోగ మార్పిడిలాంటి సవాళ్ళను ఉమ్మడిగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

ఈ ఉమ్మడివనరులను కాపాడుకొంటున్న వివిధ పల్లెసంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ, తాము తమతమ పల్లెల్లో చేపడుతున్న వివిధ నేల నీటి సంరక్షణా కార్యక్రమాల వల్ల, ఉపాధిహామీ ఇతరపనులవల్ల, స్థానిక అడవిజాతి మొక్కలపెంపకం వల్ల తమ పల్లెల్లో వ్యవసాయం, పశుజీవాలపెంపకం బలంగా ఉందని, బోర్లు, బావుల్లో నీళ్ళు ఉంటున్నాయని అన్నారు. మేముచేపట్టిన పనులవల్ల పాపాగ్ని నదిలో నీళ్ళు ఏరకంగా పెరిగాయో, ఎలా ప్రవహిస్తోందో తెలుసుకొని ఇంకా తమ కార్యాచరణను మెరుగుపరచుకోవడానికి ఈ నదీ నడకను ఉపయోగించుకొంటామని అన్నారు. పాపాగ్ని నదీ నడకలో పాల్గొన్న పల్లెసంఘాల ప్రతినిధులు, పల్లె కార్యకర్తలు, ఎఫ్ ఈ ఎస్, ఆర్ ఇ డి ఎస్, జనజాగృతి, సిఎస్ఎ సంస్థల ప్రతినిధులు, జలవనరులశాఖ జై ఏ ఈ మహేశ్, తనకల్లు రెవిన్యూ ఇన్స్పెక్టర్ తదితరులు వివిధ అంశాలను పరిశీలించారు. ముఖ్యంగా నది భౌగోళిక పరిస్థితులు, నది వెడల్పు, లోతు ఎంత, ఎక్కడ ఎక్కువగా ఉంది, ఎక్కడ తక్కువగా ఉంది, గట్లు వాలుగా ఉన్నాయా, కోతకు గురైఉన్నాయా, నదిలో ఇసుక ఎలాఉంది, రాళ్ళు ఎలా ఉన్నాయి, అన్న విషయాలు పరిశీలించారు. పాల్గొన్న వ్యక్తులు ఒకచోట ఆగి దాదాపు 10 నిమిషాలు వివిధ ధ్వనులను ఏకాగ్రతతో విని వాటిని నమోదుచేశారు. వాటిలో వివిధ పక్షులైన జిట్టలు, కోకిలలు, వానకోయిలలు, వంగపడు పక్షులు, బెళగువ్వలు, తేనెపిట్టలు, పసరికలు, వడ్రంగిపిట్ట, నీళ్ళ బూచిగాడు, నెమళ్ళు, ఎర్రమీసాలపిట్టలు, పిగిలిపిట్టలు, తీతవలు మొదలైన పక్షులు, వాటి ధ్వనులు, గిజిగానిగూళ్ళు, వాటి ఆవాసాలు గమనించారు. నదిలో అద్భుతమైన జీవవైవిధ్యం ఉన్నట్టు పాల్గొన్న ప్రతినిధులు గుర్తించారు. తంగేడు, తెల్లపూలి, అతిబల, వావిలాకు, బందేరు, జిల్లేడు లాంటి పొదలు, మోతుక, నల్లతుమ్మ, నారవ, పొలికి, కానుగ, తపసి, అడవి ఆముదం లాంటి చెట్లు, తీళ్ళతీగ, మేకమేయని తీగ, తొట్లితీగ, నల్లేరు వివిధరకాల తీగలు, బోద, కాశీ గడ్డి, జనుము, దర్భగడ్డి, కాకివెదురు, గరిక లాంటి గడ్డిజాతులు, మంచికలబంద గమనించారు. అలాగే సర్కారు తుమ్మ, ఇసుకరేణి లాంటి ఆక్రమణ జాతులు గమనించారు. పాములు, తొండలు, నలికిరి లాంటి సరీశృపాలు, గవ్వలు, నత్తలు, వివిధరకాల చేపలు నదిలో ఉండటం చాలా ఆశ్చర్యానికి గురిచేసింది. నదిలో చాలాచోట్ల మడుగులు ఉన్నవి. ఈ మడుగులలో వివిధ రకాల చేపలు ఉన్నాయి. నదీ గర్భం మొత్తం పచ్చని గడ్డి, రాళ్ళతో కప్పబడి ఉన్నది. నదిలో ఉన్న గడ్డి పశుజీవాలకు ముఖ్య ఆహారంగా ఉపయోగపడుతున్నది. ఈ ప్రాంతంలో ఎర్ర మట్టి, ఒండ్రు మట్టి, నల్ల మట్టి మిశ్రమంగా ఉండడం వలన వేరుశెనగ, చిన్నధాన్యాలు, పప్పుధాన్యాలు, టమోటా, రాగి, మిరప వంటి పంటలు విస్తృతంగా సాగు చేయబడుతున్నాయి అని ఒక పంచాయతీ సభ్యుడు తెలిపారు. నదిలో ముఖ్యంగా తెల్లరాయి, నల్లరాయి, పెద్దరాళ్ళు ఉన్నాయి. నదిలో పెద్దపెద్ద బండరాళ్ళు నీటిప్రవాహానికి నునుపుదేలి ఉండటం నీటి ఉధృతికి ఒక ఉదాహరణ అని, నీటిప్రవాహ వేగాన్ని నిదానించడానికి ఇంకా కొండలు గుట్టల్లో వివిధ నేలనీటి సంరక్షణా చర్యలు చేపట్టాలని, దీనికి ఉపాధిహామీ, వాటర్ షెడ్ లాంటి ప్రభుత్వ పథకాలను విరివిగా ఉపయోగించాలని అభిప్రాయపడ్డారు. మేనెల మధ్యలో కూడా పాపాగ్ని నదిలో ఇంకా ప్రవాహం ఉండటం మన ప్రాంత ఉమ్మడివనరుల్లో ఊటలు ఉన్నాయనడానికి తారాణం, వీటిని పరిరక్షించుకోవలసిన భాధ్యత మనమీద ఉందని జలవనరుల శాఖ జీూజు మహేశ్ గారు పేర్కొన్నారు.

పాపాగ్ని నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజలు, పల్లెసంఘాలు తమతమ పల్లెల్లోని ఉమ్మడివనరులను కాపాడుకొని, సంరక్షిస్తుండటంవల్ల పాపాగ్నిలో ఎండాకాలంలో కూడా నీళ్ళు ప్రవహిస్తున్నాయని, తద్వారా ఎన్నోరకాల ప్రత్యక్ష పరోక్ష పర్యావరణ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక ప్రయోజనాలను పొందుతున్నామని పరిసరప్రాంత ప్రజలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పరిసరగ్రామాల ప్రజలు పాపాగ్ని నది మాకు జీవనరేఖ అని ఇందులో నీళ్ళు చాలా స్వచ్ఛంగా ఉన్నాయని, ఎలాంటి కాలుష్యానికి గురికాకుండా ఇలాగే కొనసాగించాలని కోరారు. ఈ నదీ నడకవల్ల పాపాగ్నినదీ పరిరక్షణకు చేపట్టాల్సిని వివిధ పునరుద్ధరణ పనులు, పరిరక్షణపై మంచి అవగాహన కలిగిందని, ఇదొక కొత్త అనుభూతినిచ్చిందని పాపగ్నిలో నడిచిన పలువురు తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, పంచాయితీలు, ప్రజలతో చర్చించి, జిల్లాకలెక్టరు అధ్వర్యంలో ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను తయారుచేస్తామని తెలిపారు. నదీ నడక ప్రపంచవ్యాప్తంగా అన్నిదేశాల్లో మే 16వతేదీన జరుపుకొంటున్నారని, అందులో భాగంగా సంస్థ ఆంధ్రప్రదేశ్ తోపాటు కర్ణాటక, గుజరాత్, మధ్యప్రదేశ్, ఒడిషా, రాజస్తాన్, మహారాష్ట్రలలో నదీనడకను నిర్వహిస్తున్నామని సంస్థ టీం లీడర్ భక్తర్ వలి తెలిపారు. నడక చివరలో మరో వినోదాత్మక కార్యక్రమం నిర్వహించబడింది. ఇందులో పాల్గొనేవారు తమ పరిసరాలలోని ప్రకృతికి చెందిన ఐదు అంశాలను సేకరించి, వాటిని స్పర్శ, అనుభూతి, దృష్టి మరియు శ్రవణం ద్వారా ప్రకృతితో ఉన్న పరస్పర సంబంధాన్ని అర్థం చేసుకోవాల్సి వచ్చింది. ఈ కార్యక్రమాన్ని అధికారులు మరియు గ్రామీణ ప్రజలు ఎంతో ఉత్సాహంతో ఆస్వాదించారు. ఈకార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ధనశేకరన్, శ్రీనివసరెడ్డి, ఆదినారాయణ, రమణ, ఎఫ్ఈఎస్ యన్. పి కుంట సభ్యులు, సి.ర్.పి లు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**రాజన్న సిరిసిల్ల :** ధాన్యం సేకరణ ప్రక్రియలో నిమగ్నమైన అధికారులు అప్రమత్తంగా ఉండి క్షేత్ర స్థాయిలో కొనుగోళ్ళ ప్రక్రియ వేగవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని,ధాన్యం తరలింపు,ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీలో జాప్యం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం,వాహనాల ద్వారా ధాన్యం తరలింపు, హమాలీల సంఖ్య పెంచి అన్ లోడింగ్ చేయడం,ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ, రైతులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై శనివారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఆర్డీఓలు, పౌర సరఫరాలు,వ్యవసాయ, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, రవాణా,మెప్మా, మార్కెటింగ్,మార్క్ ఫెడ్,కార్మిక శాఖ అధికారులు,అన్ని మండలాల ప్రత్యేకాధికా రులు, తహసీల్దార్లు, ఏపీఎం లు, ప్యాక్స్ సెక్రటరీలతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తూకం వేయడం, తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు, గోదాములకు తరలించడంపై అధికారులు దృష్టి సారించి, క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా



చూడాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించేందుకు సరిపడా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని,వాహనాలు సమకూర్చకపోతే సంబంధిత కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో డిమాండ్ కు అనుగుణంగా వాహనాలు సమకూర్చాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్ కోసం, మిల్లులు, అపరల్ పార్క్ లో ధాన్యం అన్ లోడింగ్ చేయడం కోసం హమాలీల కొరత లేకుండా చూడాలని, హమాలీల సంఖ్యను డిమాండ్ కు అనుగుణంగా పెంచి, ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ముఖ్యంగా రైతులకు ఇబ్బందులు కలగకుండా రైతుల నుండి సేకరించిన ధాన్యానికి సంబంధించిన ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ జాప్యం చేయవద్దని ఆదేశించారు. ఏపీఎం లు ప్రత్యేకంగా దీనిపై దృష్టి సారించి తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వద్ద ఉన్న పరిస్థితులను పర్యవేక్షణ చేయడానికి కేటాయించిన రెవెన్యూ, ఇతర శాఖల సిబ్బంది సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలని,క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.

## ఎస్ఐఆర్ పారదర్శకంగా నిర్వహించాలి

**హైదరాబాద్ :** తెలంగాణ భవన్లో జరిగిన సనత్నగర్ నియోజకవర్గానికి చెందిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి, సనత్నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. రాష్ట్రంలో చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమానికి సంబంధించి ఎంపిక చేసిన బూత్ లెవెల్ అసిస్టెంట్లతో కూడిన ఈ సమావేశంలో కేటీఆర్ వారికి ఎస్ఐఆర్ (ఎస్ఐఆర్) పైన దిశానిర్దేశం చేశారు. కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణవ్యాప్తంగా "కాంగ్రెస్ పోవాలి, కేసీఆర్ రావాలి" అన్న ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉన్నది. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ప్రజావ్యతిరేక కాంగ్రెస్ ను పక్కన పెట్టి, ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్ని తిరిగి తీసుకువస్తారు. తమకు వ్యతిరేకంగా ఉన్న పార్టీల ఓటర్లను, వారి మద్దతు దారులను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం, ప్రాంతీయ పార్టీలు ఉన్న రాష్ట్రాల్లో ఈ ఎస్ఐఆర్ను అడ్డగోలుగా వినియోగించడం వంటి అనేక ఆరోపణలున్నాయి. ఎస్ఐఆర్ పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ లేనే లేదు.. కేవలం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వచ్చిన గాలి గత్తర వల్ల కొంత కనిపిస్తుంది. సోషల్ మీడియాలో ఎక్కువ, సొసైటీలో తక్కువ ఉన్న పార్టీ బీజేపీ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేస్తున్నది కూల్చివేతలే. నగరంలో కనీసం తాగునీటి సరఫరా, దోమల నియంత్రణ వంటి అంశాలను కూడా నిర్వహించలేని పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉన్నదరి అన్నారు.

## చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు

**కరీంనగర్ సిపి గౌష్ ఆలం**

**కరీంనగర్ :** రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకుని కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. శనివారం నాడు కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో విశ్వ హిందూ పరిషద్ బజరంగ్ దళ్,గోరక్ష ప్రముఖ్ తదితర హిందూ మత సంఘాల ప్రతినిధులతో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఒక ముఖ్యమైన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.పండుగ వేళ ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే సహించేది లేదని స్పష్టం చేశారు. పశువుల అక్రమ రవాణా లేదా గోవధకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా,తక్షణమే పోలీసులకు తెలియజేయాలే తప్ప చట్టాన్ని ఉల్లంఘించ కూడదని హెచ్చరించారు. అలా కాదని చట్టాన్ని అతిక్రమిస్తే,తెలంగాణ గోవధ నిషేధ మరియు జంతు సంరక్షణ చట్టం,1977 ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని తేల్చి చెప్పారు.వ్యూహాత్మక ప్రాంతాలలో 6 చెక్పోస్టులుపశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా 121 చెక్పోస్టులు,52 అంతర్రాష్ట్ర చెక్పోస్టులు పనిచేస్తున్నాయని..కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేకంగా 6 చోట్ల చెక్పోస్టులను ఏర్పాటు చేసినట్లు సీపీ వెల్లడించారు.

## కరీంనగర్ అభివృద్ధికి 895 కోట్లు కేంద్రం పచ్చజెండా

**కరీంనగర్ :** కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 895 కోట్లతో ప్రతిపాదించిన మూడు ప్రాజెక్టులకు అర్బన్ చాలెంజ్ ఫండ్ కింద సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. కేంద్ర మంత్రి సంజయ్ కుమార్ చొరవతో రహదారులు వరద నివారణ, వ్యర్థాల నిర్వహణ పనులకు ఈ నిధులు అందనున్నాయి. ప్రాజెక్టుల క్షేత్రస్థాయి పరిశీలనకు కేంద్ర అధికారుల బృందం నగరానికి రానుంది మంత్రి సంజయ్ కృషితో కరీంనగర్ మోడల్ సిటీగా మారనుందని అధికారులు తెలిపారు.

## రోడ్ నిర్మాణ పనులు పరిశీలించిన కలెక్టర్ కె. హైమావతి

**హుస్నాబాద్ :** హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు 77.20కోట్లతో నాలుగు వరసల రోడ్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రోడ్ వెంబడి చెట్లు కటింగ్, పొదల తొలగింపు ప్రక్రియ దాదాపు పూర్తి అయిందని ఎలక్ట్రిక్ స్తంభాల షిఫ్టింగ్ పనులు సైతం వేగంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్, కాంట్రాక్టర్ జాయింట్ పర్యవేక్షణ చేసి మున్సిపల్ ప్రాంతాల్లో పెండింగ్ లో ఉన్న చెట్లు కటింగ్,మార్నింగ్ చేసిన వరకు నివాసాలను తొలగించే ప్రక్రియ పూర్తి చెయ్యాలని ఆదేశించారు. రోడ్ పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణిత కాల వ్యవధిలోపు నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ రామ్మూర్తి, తహసిల్దార్ లక్ష్మా రెడ్డి, విద్యుత్ శాఖ డిఈ, తదితరులు ఉన్నారు.

## సైబరాబాద్లో కొత్త తరహా సైబర్ నేరం

**హైదరాబాద్ :** సైబరాబాద్ లో సరికొత్త తరహ సైబర్ నేరం బయటపడింది. ఈ సిమ్ ను ఫిజికల్ సిమ్ గా మార్చాలనీ బ్యాంక్ అధికారుల పేరుతో బాధితుడికి సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసారు. ఈ సిమ్ ను చేంజ్ చేసి జనరల్ సిమ్ గా మార్చి తాము పంపిన ఫోన్ లో వేయండి అని నమ్మించారు. మోటోరాల ఫోన్ ను బాధితుడికి పంపి ముందుగానే కొన్ని యాప్ లను పెట్టారు. తరువాత బాధితుడి ఖాతాలో ఉన్న 77 లక్షలు రూపాయలు కాజేసారు సైబర్ నేరగాళ్లు. సైబర్ క్రైమ్ డీసీపీ సాయి మనోహర్ మాట్లాడుతూ వెస్ట్ బెంగాల్ లో ఒక చెట్టు కింద కూర్చుని ఈ తరహా సైబర్ నేరానికి సైబర్ నేరగాళ్లు పాల్పడుతున్నారు. అచ్చం జాంతార తరహాలో నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ నేరంలో ఆరుగురిని పోలీసులు అరెస్టు చేసారు. 15 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. నెల రోజుల పాటు వెస్ట్ బెంగాల్, ఢిల్లీ లో ఆపరేషన్ నిర్వహించినట్లు డీసీపీ వెల్లడించారు.

## కోదాడ లో "బడిబాట"

**కోదాడ :** పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో శనివారం "బడిబాట" (ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట) కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినులు కలిసి పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటికీ తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో లభించే నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్లు, మధ్యాహ్న భోజన పథకం మరియు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన వంటి వసతులను వివరించారు. ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, బడి వయసు పిల్లలు ఎవరూ బయట ఉండకుండా చూడాలని కోరారు. టాపర్లకు అభినందనల జల్లు:ఇదే వేదికపై, ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాల కీర్తిని చాటిన విద్యార్థినులు కట్టికోల పూజశ్రీ మరియు మాలవతు పవిత్రలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు తోటి విద్యార్థినులు ఘనంగా అభినందించారు. వారి ప్రతిభ మిగిలిన విద్యార్థినులకు ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి కూడా కార్పొరేట్ సంస్థలకు దీటుగా అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని ఈ విద్యార్థినులు నిరూపించారని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## హోటల్లో అగ్ని ప్రమాదం.. తప్పిన ప్రాణ నష్టం

**సికింద్రాబాద్..** రెజిమెంటల్ బజార్ మెట్రో పాలిస్ హోటల్ లో తెల్లవారుజామున అగ్నిప్రమాదం సంబంధించినది. ఈ హోటల్లోని మూడవ అంతస్తులో ఉన్న వంట గదిలో నుండి ఒక్కసారిగా మంటలు ఎగిసిపడి పక్కనే ఉన్న రెస్టారెంట్ కు వ్యాపించడంతో అగ్ని ప్రమాద తీవ్రత పెరిగింది.మంటల తీవ్రత వేడి కారణంగా, వంటగదిని ఆనుకుని ఉన్న భోజనశాల అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. అయితే అగ్నిమాపక సిబ్బంది మంటలు మిగిలిన అంతస్తులకు భవనంలోని ప్రక్క భాగాలకు వ్యాపించకుండా నివారించారు. ఈ హోటల్లో బస చేస్తున్న 67 మంది ఈ అగ్ని ప్రమాద ఘటనకు భయాందోళనకు గురికాగా వారిని హైడ్రాలిక్ ప్లాట్ఫామ్ వెహికల్ బ్రాంటో స్కైలిఫ్ట్ ద్వారా సురక్షితంగా కాపాడినట్లు అగ్నిమాపక అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విద్యుతఘాధం మూలంగానే అగ్నిప్రమాదం సంభవించిందని అగ్నిమాపక అధికారులు భావిస్తున్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL 2013/54348 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881